

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31

సహర్
ఉ॥ 05 : 09

## విధేయతకే పట్టం ...!



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి డెవలప్‌మెంట్ చైర్మన్ పదవి

2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త
సోమవారం 18, మార్చి 2024 16 పేజీలు



- అమల్లో పకడ్బందీ నిబంధనలు
- పరీక్ష కేంద్రాలపై గట్టి నిఘా
- అధికారులు హై అలెర్ట్
- మాస్ కాపియింగ్ కంట్రోల్ అయ్యేనా ..?
- జిల్లాలో 12వేలకు పైగా పరీక్షలకు హాజరు

# టెన్త్ స్టంట్ రెడీ

## నేటి నుంచి 'పది" పరీక్షలు

ప్రభాతవార్త, భద్రాచలం : పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఓ వైపు ఎండ ప్రభావం .. మరోవైపు పరీక్షల ఒత్తిడి నెలకొంది. పది పరీక్షల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. ఈ సారి పకడ్బందీ నిబంధనలు అమలులోకి వస్తున్నాయి. పరీక్ష కేంద్రాలపై అధికారులు గట్టి నిఘా పెట్టారు. జిల్లా వ్యాప్తంగా 73 పరీక్ష కేంద్రాల్లో దాదాపు 12వేలకు మందికి పైగా బాలబాలికలు పరీక్షలకు హాజరవుతున్నారు. మాస్ కాపింయింగ్ జరగకుండా నిరోధించాలని పరీక్ష సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఎంత వరకు సక్సెస్ అవుతుందన్నది వేచి చూడాల్సిందే.



2వ పేజీలో...

# భద్రగిరి

## బినామీల దందాగిరి..

భద్రాద్రి కొత్తగూడెం క్రైం బ్యూరో, ప్రభాతవార్త : భద్రాచలం....అడ్డదారి వ్యవహారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.ఇక్కడ జరిగే చీటింగ్ వ్యవహారాలకు అడ్డూఅదుపులేని పరిస్థితి.అక్రమార్కులు ఇక్కడ దర్జాగా బతికేస్తున్నరు.. బ్లాక్‌మెయిలర్స్‌కు ఇది అనుకూలమైన ప్రాంతంగా మారింది..మోసాలు,మాయలు చేసేవాళ్ళకు ఇదో అడ్డా ఐపోయింది.నిబందనలకు విరుద్ధంగా ఇక్కడ జరిగే అనేకదందాలను అడ్డుకునే అధికారులు లేకపోవడంతో దందాలు చేసేవారికి వరంలామారింది.



- ష్యూరిటీ చెక్‌లు ప్రైవేటువ్యక్తుల చేతికి
- కేసుల పేరుతో కిరికిరి....
- చిట్టీల పేరుతో వికృతఖేళి..
- కోట్లల్లో ఎగ్గొట్టి.....
- పాటదారులకు కుచ్చుటోపి
- తప్పించుకున్నారు ఐపి పెట్టి
- శాపంలా మారుతోంది ష్యూరిటీదారులకి

2వ పేజీలో...

# జోరుగా.. ఇసుక దందా!

పాల్వంచ, ప్రభాతవార్త: "తోడేస్తున్నారు... ఒకటా రెండా... లెక్కపెట్టలేనన్ని ట్రాక్టర్లతో... మనుషులతో తవ్విస్తే ఆలస్యం అవుతుందని యంత్రాల సాయంతో యధేచ్ఛగా తోడి అమ్మేసుకుంటున్నారు... జోరుగా ఇళ్లనిర్మాణాలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి అధికారుల కనుసన్నల్లో

2లో..



- అరికట్టడం అసాధ్యమా.?
- శ్రీనివాసకాలనీ, కుంటినాగులగూడెం, పాత పాల్వంచ కేంద్రంగా అక్రమ దందా
- స్థానిక అధికారులకు ప్రతీ రోజు వేలల్లో లంచం
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10 వేల వరకు నెలకు లంచం
- అనధికారి ర్యాంపుల వద్ద అధికారులు కాపలా.?!
- ఉన్నతాధికారులకు తెలియకుండానే స్థానిక అధికారుల దందా

## ప్రలోభాలు లేని ఎన్నికలకు సహకరించండి

- అవసరమైతే కాంట్రాక్ట్ ఉద్యోగులను వినియోగిస్తాం
- ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్స్‌ను వేరే కౌంటర్లో లెక్కిస్తారు
- నిబంధన వాడిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



16వ పేజీలో...

# టెన్త్ "స్టంట్" రెడీ ...!

### (మొదటి పేజీ తరువాయి..)

**-నేటి నుంచి 'పది" పరీక్షలు**

పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇటీవలే ఇంటర్ పరీక్షలు విజయవంతంగా ముగియగా పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 12,341 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో 5,901 బాలురు, 6,440 బాలికలు ఉన్నారు. 667 మంది బాలబాలికలు సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహన కోసం జిల్లా వ్యాప్తంగా 70 రెగ్యులర్,03 సప్లమెంటరీ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం 73 మంది సీఎస్‌లు, 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు 887 మంది ఇన్విజిలేటర్‌లు పదవ తరగతి పరీక్షల్లో పాల్గొంటున్నారు. ప్రతి సెంటర్‌లో సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు జరుగుతాయి. 9.35 తరువాత పరీక్షలకు హాజరు కానివ్వరు. మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురావడాన్ని నిషేధించారు. ఇది పరీక్ష రాసే విద్యార్థులతో పాటు సిబ్బందికి కూడా ఖచ్చితంగా పాటించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. జిరాక్స్ సెంటర్‌లను కూడా మూసి వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా 9396654181 హెల్ప్‌లైన్ నెంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

**-అమల్లో పకడ్బందీ నిబంధనలు**

గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది పరీక్ష సెంటర్‌లో గట్టి నిబంధనలను అమలు చేయనున్నారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రశ్నాపత్రం ప్రతి పేజీపై హాల్ టిక్కెట్ నెంబర్ వేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా విద్యార్థి మూమెంట్ రిజిష్టర్ కూడా మెయింటెన్ చేస్తున్నారు. విద్యార్థులు బయటకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు ఈ రిజిష్టర్‌లో సమయం వేసి సంతకం చేయాల్సి ఉంది. పరీక్షల డ్యూటీ సిబ్బంది తమ తమ వాహనాలను ఒక ప్రత్యేక ప్రాంతంలో పెట్టాలనే నిబంధన కూడా పెట్టారు. ఇందుకు సంబంధించి ఆదివారం సాయంత్రం ఉన్నతాధికారులతో జూమ్ మీటింగ్ కూడా నిర్వహించారు. తగు సూచనలు, సలహాలు, జిల్లా అధికారులకు జూమ్ మీటింగ్‌లో నివేదించారు. ఎట్టి పరిస్థితుల్లో మాస్ కాపియింగ్ జరగకుండా చూడాలని ఆదేశించినట్లు తెలిసింది.

**-మాస్ కాపింయింగ్ కంట్రోల్ అయ్యేనా ..?**

పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అదికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పది పరీక్షలపై అప్రమత్తం అయ్యి అన్ని శాఖల అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అందరిని అలర్ట్ చేశారు.

మాస్ కాపీయింగ్ నిరోధించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మాస్ కాపియింగ్ జరిగే అవకాశం ఉన్న ప్రభావిత ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టారు. ఎవరైనా మాస్ కాపింయింగ్ ప్రోత్సహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులు నిర్ణయించారు.

ఇందు కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు వెల్లడించారు. మరి మాస్ కాపీయింగ్ కంట్రోల్ అవుతుందా .. లేదా అన్నది వేచి చూడాల్సిందే.

---

# భద్రగిరి..

### (మొదటి పేజీ తరువాయి..)

పవిత్రమైన భద్రాచలం(భద్రగిరి) పేరును వాడే సుకుంటూ అడ్డదారి పనులు చేసేస్తూ దర్జాగా బతికేస్తున్న వారి సంఖ్య భద్రగిరిలో ఎక్కువగానే ఉంది. ఏజెన్సీ ప్రాంతమైన భద్రా చలం కేంద్రం గా చేసుకొని 1/70 చట్టానికి విరు ద్ధంగా చిట్ ఫండ్స్ ను నిర్వహిస్తున్నవారు వాటిని నిబందనల ప్రకారం నడపకపోవడం చివరకు ఐపి పెట్టేసి పాటదారులకు చుక్కలు చూపిం చ డం పరి పాటిగా మారింది. గిరిజన ప్రాంతంలో చిట్ ఫండ్స్ నిర్వహించేందుకు అవసరంఅయ్యే కనీస నిబందనలు పాటించని చిట్ నిర్వహకులు వాటి ని నడపలేని పరిస్దితిల్లో ఐపి పేరుతో పాట దారులకు,ష్యూరిటీలు పెట్టినవారికి నరకం చూపి న, చూపిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

**ష్యూరిటీదారులకు చుక్కలు**

భద్రాచలంలో వెలుగు చూసిన ఓ వ్యవహారం చిట్టీల మాటున సాగిన ఓ అనైతిచర్యకు అద్దంపడుతోంది. చిట్టీ నిర్వహణకు సంబందించిన ష్యూరిటీ ప్రక్రియను పక్కదోవపట్టించిన ఓఘటన ష్యూరిటీలు పెట్టేవాళ్ళను భయాందోళనలకు నెట్టేసింది. సాక్షాత్తూ భద్రగిరిని కేంద్రంగా చేసుకొని భద్రాద్రి పేరునువాడేసుకొని చిట్ ఫండ్స్ ను నిర్వహించిన నిర్వాహకులు 2018లో చిట్‌పండ్స్ ను సరిగానిర్వహించలేక కోట్లకు ఐపి పెట్టి తప్పించుకున్నారు. పాటదారులను మోసంచేసిన సదరు నిర్వహ కులు ఇంకా కసితీరనట్లుగా బినామీలద్వారా పాటదారులను ఇబ్బందులు పెట్టేదిశగా వేస్తున్న అడుగులు చర్చనీయాంశగా మారుతోంది. ఆలస్యంగా వెలుగుచూసిన ఓసంఘటనను పరిశీలిస్తే చిట్టీల మాటునసాగుతున్న దందాలు వెలుగులోకి వచ్చాయి. 2018లో ఐపి పెట్టిన చిట్టీ నిర్వహ కులు పాటదారులు తమకు ఇచ్చిన ప్రామసరీ నోట్లు,చెక్‌లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వారిద్వారాకోర్టుల్లో కేసులు వేయిస్తున్న పరిస్దితినెలకొంది.

భద్రాచలంలో ఐపి పెట్టిన చిట్‌పండ్ నిర్వాహకులు ఓ పాటదారునికి సంబందించిన ష్యూరిటీ దారునికి తమ బినామీలు అయిన ప్రైవేటువ్యక్తుల ద్వారా కోర్టు నోటీసులు ఇప్పించి ఇబ్బందులకు గురిచేసిన ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. ఒకవేళ పాటదారులు పాటపాడుకున్నాక మిగిలిన సొమ్ములు కట్టకపోతే నిర్వాహకులే తమ దగ్గరున్న ఆధారాలతో వారిపై న్యాయపరమైన పోరాటం చేయాలి. అయితే ఓ పాటదారునికి సంబందించి నిర్వహకులు ,వారు ఐపి పెట్టేసి ఆ తర్వాత తమ దగ్గరున్న నోట్లు,చెక్‌లను ప్రైవేటు వ్యక్తుల చేతికి ఇచ్చి వారిద్వారా అప్పుతీసుకొని ఇవ్వడంలేదంటూ కేసులు వేయిస్తున్న పరిస్దితి ప్రస్తుతం భద్రాచలంలో చర్చనీయాంశంగా మారింది.

ఐపి పెట్టిన చిట్‌ఫండ్ నిర్వహకుల దగ్గరున్న తమ చెక్‌లు ప్రవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళి తమపై కేసులు పెట్టే పరిస్దితి రావడంతో ష్యూరిటీదారులు గగ్గోలు పెడుతున్నారు. ఓపాటదారునికి ష్యూరిటీపెట్టిన రామకృష్ణ అనేవ్యక్తిపై చిట్‌ఫండ్ నిర్వహకుల దగ్గరున్న చెక్‌లను తీసుకొని భద్రాచలంకు చెందిన ఓ వ్యాపారి తన దగ్గర అప్పుతీసుకొని ఇవ్వడం లేదంటూ కోర్టుకి వెల్లడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారం ఇప్పుడు భద్రాచలంలో సరికొత్తవివాదాలకు దారితీస్తోంది. ప్రస్తుతం దీనికి సంబందించి భద్రాచలం కేంద్రంగా అనేక పంచాయితీలు జరుగుతున్నాయి. పాటదారుడు, ష్యూరిటీదారుని మద్య వివాదాలు చోటుచేసుకుం టున్నాయి. దీనికి సంబందించి మాట్లాడేందుకు ఐపి పెట్టిన చిట్టీ నిర్వహకులను పంచాయితీకి రమ్మంటే వారు మొఖంచాటేస్తున్నారు. కాకపోతే ఈ దందా విషయంలో అటుపాటదారులకి ఇటూ ష్యూరిటీ పెట్టిన వారి మద్య తీవ్రమైన వాగ్వివాదాలు చోటచేసుకుంటున్నట్లుగా సమాచారం. నీకు ష్యూరిటీ పెట్టడంవల్లే నాపై కోర్టుకి వెళ్ళారు ఆ సొమ్ములు కట్టాలని లేదంటే నీకున్న రైస్‌మిల్లు రాసి ఇవ్వాలని ష్యూరిటీ దారుడు పాటదారినిపై ఒత్తితెస్తున్నారట. అయితే తాను లక్షల్లో చెల్లించాల్సిన అవసరం లేదని తాను అంతివ్వాల్సిందికూడా లేదని పాటదారుడు తెగేసి చెపుతున్నారట. ఈ క్రమంలో చోటుచేసుకున్న వివాదాల నేపధ్యంలో పాటదారుడు గుండెపోటుకు గురైనట్లు సమాచారం. చివరకు ఈ వ్యవహారం ఎటుపోతోందో..? అనేది వేచి చూడాల్సిందే....

---

# జోరుగా ఇసుక దందా

### (మొదటి పేజీ తరువాయి..)

అక్రమ దందా జోరందుకుంది..." ఏంటండి ఈ మాటలు విని అవాక్క య్యారు... మరీ ఇంతలా ఇసుక దందా జరుగుతుందని అనుకుంటు న్నారా... ఇదంతావాస్తవమే... ఎందుకంటే పాల్వంచలో ఇసుక అక్రమ దందాకు అధికారులే సాయం చేస్తున్నారు కాబట్టి... కంచే చేను మేస్తే ఎవరూ గుర్తించరు.. పట్టుకోలేరు అన్నట్లుగా ప్రభుత్వ అధికారులే దగ్గరుండి మరీ ఇసుక తోడిస్తున్నారంటే ఇక అర్థం చేసుకోండి ఏ రేంజ్‌లో ఇసుక దం దా కొనసాగుతుందో అని... అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకనే తోడేసుకుంటున్నారు. అధికారులకు రోజుకు వేలల్లో లంచం ఇస్తే వారి జేబుల్లోకి లక్షల్లో ఆదాయం వస్తుందనే అందరికీ తెలిసిన విషయమే. దీన్ని అరికట్టలేరా... అరికట్టడం అసాధ్యమా... లోకల్ అధికారులు పట్టించుకోకపోతే జిల్లా అధికారులు ఏం చేస్తున్నారు... కలెక్టరేట్ కూడా పాల్వంచ పరిధిలోనే ఉంది... జిల్లాశాఖల అధికారులు కూడా స్థానికంగానే ఉంటారు... అసలు వారు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు...

**- అరికట్టడం అసాధ్యమా.?**

"పాల్వంచ..." ఈ పేరు వినగానే గతంలో... నిన్న మొన్నటి వరకు స్టీల్‌ప్లాంట్, స్పాంజి ఐరన్, ఎన్‌ఎండీసీ, నవభారత్, ఏపీ స్టీల్, కేటీపీఎస్ పవర్‌ప్లాంట్... ఇలా పరిశ్రమల పేర్లు ఎక్కువగా గుర్తుకొస్తాయి. ఎవరైనా సరే మీదెక్కడ అని అడిగితే మాది పాల్వంచ అని చెప్పగానే.. ఓహ్... మాకెందుకు తెలియదు మీ దగ్గర కేటీపీఎస్ ఉంది కదా... నవభారత్, ఎన్‌ఎండీసీ అన్ని పరిశ్రమలు ఉన్న ప్రాంతం అదే కదా పాల్వంచ అని చెప్తుంటారు... ఇలా అందరికీ సుపరిచితమైన పాల్వంచ పేరు... ఇప్పుడు మాత్రం అక్రమ ఇసుక దందా, భూకబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది... ఇప్పుడు ఎవరిని అడిగినా సరే పాల్వంచ అంటే చాలు... అక్రమ ఇసుకదందా, భూకబ్జాల పేరు మారుమోగిపోతోంది... అయితే అందరికీ తెలిసిన నిజం అధికారులకు తెలియకుండా ఉందా అంటే.. వారికి కూడా తెలిసే ఉంటుంది కానీ... నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టణంలోని ప్రధాన కూడళ్ల, ప్రధాన రహదారులు, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు ఇలా చాలా చోట్ల సీసీ కెమేరాలు ఏర్పాటు చేశారు. అయితే మనోళ్లు అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లు ఈ సీసీ కెమేరాలకు ఎందుకు చిక్కడం లేదు... అంటే ఇసుక రవాణా చేసే రూట్‌లో సీసీ కెమేరాలు లేవా..? ఉంటే అవి పనిచేయకుండా చేశారా... అనే అనుమానాలు కూడా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**- పాల్వంచలో జోరుగా ఇసుక దందా...**

పరిశ్రమల ప్రాంతం.. మంచి ఇన్‌కం వచ్చే ఏరియా... జిల్లాకేంద్రం సమీపం.. చెంతనే కలెక్టరేట్ రావడంతో ఇక పాల్వంచలోని భూముల ధరలకు రెక్కలొచ్చాయి... నిన్న మొన్నటి వరకు ప్లాట్లుగా ఉన్న స్థలాల్లో ఇక్కసారిగా భవన నిర్మాణాలు ఊపందుకున్నాయి. జిల్లా కేంద్రంలో సగభాగం పాల్వంచ ఉండటంతో ఇళ్లు నిర్మించి కిరాయిలకు ఇచ్చినా మంచి ఇన్‌కం వస్తుందని భావించే వారు అపార్ట్‌మెంట్ మోడల్‌లో ఇళ్లు నిర్మించుకోవడం వల్ల ఇసుక ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో స్థానికంగా దొరికే ఇసుకను కూడా అక్రమార్కులు వేలకు వేలు రేట్లు చెప్పి విక్రయించేస్తున్నారు. చెంతనే ఉన్న ఇసుకను కూడా వదలకుండా అమ్మేసుకుంటున్నారు. పెట్టుబడి లేని వ్యాపారం కావడంతో వచ్చిందంతా లాభమే అవుతోంది. దీనికితోడు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఇక ఎవరు ఎదురుచెప్పే వారు లేక ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పాల్వంచలోని శ్రీనివాసకాలనీ, కుంటినాగుల గూడెం,పాత పాల్వంచ కేంద్రంగా ఈ అక్రమ ఇసుక దందా కొనసాగుతోంది. అధికారులకు స్థానికులు ఎన్నిసార్లు చెప్పినా సరే వారు పెడచెవిన పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- స్థానిక అధికారులకు ప్రతీ రోజు వేలల్లో లంచం...**

" లంచం... లంచం.. లంచం... ఎక్కడ చూసినా లంచం.. ఏం చేసినా లంచం... అని ఠాగూర్ సినిమాలో ఒక పవర్‌ఫుల్ డైలాగ్ ఉంటుంది.. ఆ సినిమాలో ఎవరైనా లంచం తీసుకుంటే వారిని హీరో కఠినంగా శిక్షిం చినట్లు... ప్రస్తుతం లంచం తీసుకునే అధికారులను కూడా కఠినంగా శిక్షించేందుకు జనం లోంచి హీరో వచ్చినట్లు... పాల్వంచలో జరిగే అక్రమ దందాను ఆపడానికి హీరోలాంటి అధికారి ఎవరు బయటికి వస్తారంటూ ప్రజలు వేచి చూస్తున్నారు... లంచం తీసుకున్న వాళ్లను, ఇచ్చిన వాళ్లపై కూ డా యాక్షన్ తీసుకోవాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు. అయితే స్థానిక అధికారులకు మాత్రం ట్రాక్టర్‌కు రోజుకు సుమారు రూ.వెయ్యి రూపాయల చొప్పున సుమారు 30 నుంచి 50 ట్రాక్టర్ల వరకు తిరుగుతూనే ఉన్నాయి. దీని వల్ల అధికారుల రాబడి ఎంతో మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అయితే రోజు వారీగా కాకపోయినా నెలకు రూ.10 వేల చొప్పున వసూలు చేసుకుం టున్నారని ప్రజలు ఆరోప స్తున్నారు. అయితే సదరు ట్రాక్టర్లను ఆపి అడిగితే మేం అధికారులకు లంచం ఇస్తున్నాం... మీరేంది మాకు చెప్పేదంటు బుకా యించి దర్జాగా పట్టణంలో తిరుగుతూ ఇసుక రవాణా చేయడం గమనార్హం.

**- అనధికార ఇసుక ర్యాంపుల వద్ద అధికారులు కాపలా..!?**

పట్టణంలోని స్థానిక వాగుల వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంపుల వద్ద అధికారులు కాపలా కాస్తున్నారని, వారి హయాంలోనే ఈ ఇసుక దందా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే అధికారులు కూడా రోజుకొకరు వంతులు వేసుకొని ఆ ర్యాంపుల వద్ద తిరుగుతూ వారికి రావాల్సిన మామూళ్లను వసూలు చేసుకొని ఎవరూ ఇటువైపు రాకుండా మేం చూసుకుంటాం.. మీ దందామీరు కొనసాగించుకోండని గ్రీన్ స్నిగల్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ అధికారులుగా చెలామణి అవుతూ సర్కార్ ఇచ్చే జీతం కంటే ఈ లంచం డబ్బులే రెట్టింపుగా వస్తుండటంతో అధికారులు కూడా రుచి మరిగి తమ స్థాయిని దిగజార్చుకొని మరీ కాపలా కాస్తున్నారని పట్టణ ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక రవాణా జరిగే ప్రాంతాల్లో వారు పహారా కాస్తూ పూర్తి రక్షణ ఇస్తూ అక్రమార్కులకు వెన్నుదన్నుగా ఉంటున్నారు. తమ పై అధికారులు ఎవరు వచ్చినా సరే... మనోళ్లే సార్... మనకు మామూళ్లు ఇచ్చే వారే... మీ టేబుల్‌పైన ఆ డబ్బులు వస్తాయి.. మీరెళ్లిపోండి... ఇక్కడ అంతా నేను చూసుకుంటానని చెప్తున్నారంటూ ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.

**- ఉన్నతాధికారులు స్పందించాలి...**

పాల్వంచ పట్టణ కేంద్రంగా అక్రమ ఇసుక దందా కొనసాగుతోందని, జిల్లా ఉన్నతాధికారులు తప్పక స్పందించాలని, అక్రమార్కులపై, వారికి సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని పాల్వంచ వాసులు కోరుతున్నారు. ట్రాక్టర్ల, లారీల ద్వారా ఇసుకను తరలించి వేలకు వేలు ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వారిని కట్టడి చేయాలని, ప్రభుత్వమే అధికారికంగా ర్యాంపులు ఏర్పాటు చేసి ప్రభుత్వం తరపున ఇసుకను విక్రయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

---

# విధేయతకే పట్టం ...!

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి డెవెలప్‌మెంట్ చైర్మన్ పదవి లభించింది. ఈ మేరకు 37 మందికి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవులు లభించగా అందులో పొదెం పేరు కూడా ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓటమి పాలయ్యారు. తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వీరయ్య ఆది నుంచి కాంగ్రెస్‌నే నమ్ముకుని ఆ పార్టీలోనే ఉన్నారు. ఎన్నో ఆఫర్‌లు వచ్చినా వీరయ్య వాటిని తృణపాయంగా విడిచిపెట్టారని ఎన్నికల సమయంలో పెద్ద ప్రచారమే సాగింది. ఎమ్మెల్యేగా ఓటమి పాలయ్యినప్పటికి తప్పకుండా ఏదో ఒక పదవి వస్తుందని అందరూ భావించగా వారి అంచనాలకు అనుగుణంగానే వీరయ్యకు కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. త్వరలోనే ఆయన ఆ బాధ్యతలను స్వీకరిస్తారని సమాచారం. భద్రాచలం ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే మంత్రి పదవి తప్పక వచ్చేదని ఆ పార్టీ నేతలు మొదటి నుంచి అభిప్రాయపడుతూ వస్తున్నాయి. అయితే ఎన్నికల్లో ఓడిపోయినప్పటికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి చేస్తారన్న ప్రచారం కూడా ఇటీవల బాగా సాగింది. కాగా .. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్యకు కేటాయించడంతో ఆయన అభిమానులు భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ముమ్ముందు మంచి పదవులు రావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు

# పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణ మహోత్సవంను జయప్రదం చేయండి



**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఈ నెల 19 నుండి 22వ,తేదీ వరకు జరుగు పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం,జాతరలో భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం భక్త బృందం పిలుపునిచ్చారు.కళ్యాణం సందర్భంగా దేవాలయ అలంకరణ కార్యక్రమాలు, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం నీటి వనరులు, వాహనాల పార్కింగ్ స్థలం, వివిధ రకాల షాపులకు స్థల కేటాయింపును భక్త బృందంతో పాటు మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి విఠల్‌రావు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ....కొన్ని తరాల నుండి అనాధిగా ఈ గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర కళ్యాణం జరుపబడుతూ ఉందని, జాతర కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని, గతంలో తాళ్ళ తిరునాళ్ళగా ప్రసిద్ధి పొందిందని ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ,వరంగల్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు,బానోతు నర్సింహ నాయక్, మేకపోతుల మహేష్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీనర్సు, జలగం శ్రీను, చల్ల వెంకన్న, సాంబశివరావు, బండి నాగరాజు, బొమ్మగాని పిచ్చయ్య,బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యమహా షోరూంలో దొంగతనం

## షెట్టర్ పగలగొట్టి రూ.35 వేల నగదు చోరి



**సత్తుపల్లి, మార్చి 17,(ప్రభాతవార్త):** సత్తుపల్లి పట్టణంలోని ఫ్లైవోవర్ సమీపంలో ఉన్న యమహా షోరూంలో గుర్తు తెలియని దొంగలు షెట్టర్‌ను పగలగొట్టి లోపలికి ప్రవేశించి రూ. 35 వేల 750 నగదును దోచుకెళ్లిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున జరిగింది. సత్తుపల్లి సీఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం .... సత్తుపల్లి పట్టణం ఫ్లైవోవర్ సమీపంలో ఉన్న లక్ష్మీ ఫైనాన్స్ యమహా షోరూం వెనుక భాగంలోని షెట్టర్స్‌ను పగులగొట్టి దొంగలు లోపలికి ప్రవేశించారు. రోజు వారి కలెక్షన్‌లో భాగంగా శనివారం సిబ్బంది కలెక్షన్ చేసిన నగదు రూ. 35 వేల 750 లాకర్‌లో పెట్టిన నగదును గుర్తు తెలియని దొంగలు దోచుకెళ్లారు. సీసీ కెమెరాను సైతం దొంగలు పగులగొట్టి కొన్ని మోటార్ వెహికిల్స్‌క సంబంధించిన స్పేర్‌పార్ట్స్ దొంగిలించిన విషయాన్ని గుర్తించి షోరూం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిఐ క కిరణ్ కేసు నమోదు చేసి ఖమ్మం నుంచి క్లూస్ టీమ్ పిలిపించి పరిశీలించడం జరిగింది. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కిరణ్ తెలిపారు.

# గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రేపు మహిళా దినోత్సవం



**కొత్తగూడెం, మార్చి 17 - (ప్రభాతవార్త):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, కార్యదర్శి పి.విజయ్‌కుమార్‌లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఈ కార్యక్రమం జరగనుందని, కలెక్టర్ ప్రియాంక ఆల ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా మహిళా అధికారులను సన్మానించడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా జిల్లాకు తొలిసారిగా విచ్చేయుచున్న టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావును ఆత్మీయ సన్మానం చేయనున్నామన్నారు. గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్ల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిరుమలేష్, చంద్రమోహన్, కనకదుర్గ, రమేష్‌లు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలంలో సోమవారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.కామేపల్లి,ఎంజేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.కామేపల్లి కేంద్రంలో 169మంది విద్యార్థులు, ఎంజేపల్లి జడ్పీహెచ్‌ఎస్ కేంద్రంలో 119మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.పరీక్షలను ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను కూడా అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.అయితే ఫిజిక్స్,బయాలజికల్ సైన్స్ పరీక్షలుమాత్రం ఉదయం 11గంటల వరకే ఉంటాయని తెలిపారు.9.35 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు.ఉదయం 9 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

## - అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, మార్చి 17 - (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపద్యంలో జిల్లాలో పదవ తరగతి కేంద్రాల వద్ద పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చేపట్టే చర్యలకు ప్రజలు, విద్యార్థులు పోలీసు వారి సూచనలు పాటించాలని, సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాల దగనగర అన్ని జిరాక్సు సెంటర్ మూసివేయబడతాయని, ముందుగానే వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. పరీక్ష రాయడానికి హాజరయ్యే విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, గేట్ మూసివేసిన తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించరని అన్నారు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే దగ్గరలోని పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# శ్రీరామనవమి, పట్టాభిషేకంపై నేడు కలెక్టర్ సమీక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 17 - (ప్రభాతవార్త):** భద్రాచలంలో వచ్చేనెల 17వ తేదీన జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులందరూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో హాజరుకావాలని కలెక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు.

# నేరాలు-దారుణాలు

## అంతర్రాష్ట చెక్‌పోస్టు వద్ద తనిఖీలు



**బోనకల్, మార్చి 17, (ప్రభాతవార్త):** మండల పరిధిలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద చెక్‌పోస్టులో అధికారులు ఆదివారం తనిఖీలు చేశారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చెక్‌పోస్టు వద్ద



తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ నాయక్, బోనకల్ తహసీల్దార్ ఏ.పూర్ణచందర్, బోనకల్ ఎస్ఐ మధుబాబు, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# షేక్ షబ్బీర్ మృతదేహానికి నివాళులర్పించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మృతి చెందిన షేక్ షబ్బీర్ (40) భౌతిక దేహాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం సందర్శించి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని, ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిరిపురపు రవి, గాడిపెల్లి రవి, గాడిపెల్లి నర్సయ్య, కోలా వెంకటేశ్వర్లు, షేక్ షంసు, చారి, కనకపూడి వీరస్వామి, రేగళ్ళరాము, దస్తగిరి పాల్గొన్నారు. ఫోటోరైటప్: (6).బెల్లయ్య నాయక్‌ను అభినందిస్తున్న రాంజీనాయక్.

## బెల్లయ్య నాయక్ నియామకం పట్ల రాంజీ నాయక్ హర్షం



**కామేపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్, తెలంగాణ స్టేట్ చైర్మన్, ఎన్నికల స్టార్ క్యాంపెనర్, లంబాడీల జాతిపిత తేజావత్ బెల్లయ్య నాయక్ తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులు కావడం హర్షనీయమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు భట్టు రాంజీనాయక్ ఆదివారం పేర్కొన్నారు.బెల్లయ్య నాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.




## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రముఖులకు సన్మానం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



శ్రీశ్రీ కళావేదిక భద్రాద్రి జిల్లా కమిటీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో భద్రాచలంలో మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా సాధికారిత కోసం మహిళ చేయాల్సిన బాధ్యత, నేటి బాలికలకు కావాల్సిన మేధస్సు గురించి వివరించారు. అనంతరం గిరిజన ఏహెచ్ఎస్‌లో జరిగిన సభలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఉమెన్స్ ఐకాన్ అవార్డు గ్రహీత పాల్‌రాజ్ ఇంజనీరింగ్ చైర్మన్ వరలక్ష్మిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు చిట్టె లలిత, కన్వీనర్ పద్మావతి, జిల్లా అధ్యక్షురాలు కవిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనకదుర్గ, లక్ష్మినారాయణ, వాణి, కోమల, హెచ్.ఎం.సుభద్ర, వార్డెన్ లక్ష్మీ 200ల బాలికలు పాల్గొన్నారు.

## నేడు 10వ తరగతి పరీక్షలు

**-పరీక్ష కేంద్రాల వద్ద సర్వం సిద్ధం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. మండలంలోని ఏజీహెచ్ఎస్ కే.రేగుబల్లి, జడ్పీహెచ్ఎస్ నర్సాపురం, ఏహెచ్ఎస్ కొత్తపల్లి మూడు కేంద్రాలలో అధికారులు పరీక్షలు నిర్వహించనున్నారు. అందుకు పరీక్ష కేంద్రాల వద్ద సర్వం సిద్ధం చేశారు. పరీక్షలకు హాజరయ్యే విధ్యార్ధులకు త్రాగునీరు, తాత్కాలిక వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. మండలంలోని 458 మంది విద్యార్ధులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు ఎం.మోతీరు, వీ.వెంకటేశ్వర్లు, ఏ.వీ.రామారావులు వ్యవహరించనున్నారు. డిపార్టుమెంటల్ అధికారులుగా పీ.నిషాల్‌కుమార్, కే.శ్రీనివాస్, ఎస్.హనుమంతరావులతో పాటు సీ సెంటర్ కస్టోడియన్‌గా ఎస్.వీరాకుమారి, బాధ్యతలను నిర్వహించనున్నారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్ధులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యశాఖ అధికారులు, మండల అధికారులు తెలిపారు.

## పొదెం వీరయ్యకు కార్పొరేషన్ పదవి ఇవ్వడంపై హర్షం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్‌గా నియమించడం పట్ల ఓయూజేఏసీ విద్యార్ధి నాయకుడు దుమ్ముగూడెం మండలం ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన డా.గడ్డం ఆదామ్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసి నీతి, నిజాయతీకి మారు పేరు అయిన పొదెం వీరయ్యకు కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రరెడ్డికి సహకరించిన ఉమ్మడి జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలు అయిన పొదెం వీరయ్య సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్‌గా నియమించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

**-ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు**

**-భద్రాద్రిలో పరీక్షలు రాయనున్న సుమారు 1000 మంది విద్యార్థులు**

*భద్రాచలంటౌన్, మార్చి17,ప్రభాతవార్త :*

నేటి నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 02 వరకు పరీక్షలు జరుగుతాయి. రోజుకు ఒక పేపర్ చొప్పున ఏడు రోజులు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో 4 రెగ్యులర్, 1 ప్రైవేటు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, సుమారు 1000 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సున్నం సమయ్య తెలిపారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి అయ్యిందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ




కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీరు, విద్యుత్, వైద్య సౌకర్యం కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నారు. విద్యార్ధులు 9.35 నిమిషాల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతి ఉంటుంది. ఆ తరువాత వచ్చిన విద్యార్ధులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించరు. ప్రతి 20 మంది విద్యార్ధులకు ఒక ఇన్విజిలేటర్‌లను నియమించారు. ఒక్కొక్క సెంటర్‌కు గాను నలుగురు ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు నలుగురు, నలుగురు సిట్టింగ్ బృందాలుగా నియమించారు. ఎప్పటికప్పుడు పరీక్షలను పర్యవేక్షించేందుకు మాస్ కాపియింగ్ జరగకుండా ఉండేందుకు ఈ బృందాలు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తాయి. గంట ముందే విద్యార్ధులకు పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలి. ఉదయం 8.30 గంటలకు విద్యార్ధులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఇప్పటికే హాల్ టిక్కెట్లను విద్యార్ధులకు అందజేశారు. పరీక్షలకు సిద్ధం చేశారు. హాల్ టిక్కెట్లు తీసుకోని వారు ఎస్ఎస్‌సీ వెబ్‌సైట్ నుంచి డైన్‌లోడ్ చేసుకోవచ్చు. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, పరీక్షలను వేరువేరుగా నిర్వహిస్తారు. పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య ప్రభాతవార్తకు తెలియజేశారు.

## చిన్న నాటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని ఎస్ఎస్‌కేఏహెచ్ స్కూల్(నన్నపు మోహన్ హై స్కూల్) 1991-92 సంవత్సరం విద్యను అభ్యసించిన మిత్రులలో ఒక స్నేహితురాలి అనారోగ్య రీత్య ఇబ్బందులు పడుతుందని తెలుసుకున్న మిత్ర బృందం మిత్రురాలికి మేమున్నామని ముందుకువచ్చి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం, ఇంట్లో నిత్యవసర సరుకులు నిమిత్తం, తను ఉంటున్న ఇంటి అద్ద నిమిత్తం, అనిన విధాల అందరూ తలో చేయి వేసి ఆదివారం వారి కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా కుమార్తె మాట్లాడుతూ.. మా అమ్మకి అనారోగ్య రీత్యా మాకు అన్ని విధాల ఆదుకున్న మా అమ్మ మిత్రబృందానికి ధన్యవాదాలు అని తెలియజేసింది. ఈ కార్యక్రమంలోరూతు రోజు, నాగాంబిక, లలిత, చీకట్ల శరత్‌బాబు, దేగల కిరణ్‌కుమార్, రాయల జయదేవ్, కడాలి నాగరాజు పాల్గొన్నారు.



## ఆదివారం అన్నదానానికి స్పందన

*చర్ల ప్రభాతవార్త:*



మీకోసం మీమున్నాం టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. ఇప్పటికే 122 ఆదివారాలు ద్విగ్విజయంగా పూర్తిచేసుకుంది. మలిపెద్ది నవీన్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు మలిపెద్ది రాంబాబు పద్మ, కుటుంబ సభ్యులు పంపిన వితరణలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న ఈ వారాంతపు అన్నదానంకు ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి సహకరించలని కోరారు. దాతలు తమ కుమారుడు నవీన్ జ్ఞాపకార్థం ఓ పదిమందికి దుస్తులు కూడా పంపిణీ చేసి తమ పెద్ద మనస్సును చాటుకున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడితో పార్టీ అభివృద్ధి

**-నూతన అధ్యక్షుడిని సన్మానించిన పలువురు కాంగ్రెస్ నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నర్సాపరం గ్రామానికి చెందిన వీరమాచినేని వినీల్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని అగ్రభాగంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని తనను నమ్మి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి



భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు నూతనంగా ఎన్నికైన వినీల్‌ను శాలువాతో సన్మానించారు. నూతన బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షుడికి పూర్తి సహాయ సహాకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శోభన్‌బాబు, పూజారి సూర్యచంద్రరావు, మద్ది వనజ, మాజీ సర్పంచ్‌లు వర్సా చిన్నారావు, వర్సా శివరామకృష్ణ, నాయకులు మద్ది రామిరెడ్డి, వేమనరెడ్డి, అప్పలరెడ్డి, కోటేశ్వరరావు, మాలోత్ శంకర్, జక్కుల రవి, గుమ్మడి శ్రీను, దాట్ల వినోద్, సందీప్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సిద్ధి ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

**-పొదెం వీరయ్యకు చైర్మన్ పదవి ఇవ్వడంపై హర్షం**

డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీకు చేసిన సేవలను గుర్తించి చైర్మన్ పదవిని అప్పగించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని పలువురు వక్తలు మాట్లాడారు.

# సమస్యల వలయంలో ఎంజేపీబీజీ పాఠశాల

## రెండు రోజులుగా నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

## 11 గంటలైనా టిఫెన్ పెట్టని వైనం-అస్వస్థతకు గురైన ఏడో తరగతి విద్యార్థి

(మధిరరూరల్-ప్రభాతవార్త):

రాష్ట్రప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఆచరణలో అమలుకావడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఖమ్మంజిల్లా మధిర మండలం కృష్ణాపురం గ్రామం వద్దగల మహాత్మాగాంధీ జ్యోతిరావ్‌పూలే బాలుర గురుకుల పాఠశాల పలు సమస్యలతో కునారిల్లుతుంది. ఈ పాఠశాలలో సుమారు 400మందికిపైగా విద్యార్థులు



చదువుతున్నారు. ఈ పాఠశాలలో గత రెండురోజుల నుంచి మోటారు పనిచేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు సమీపంలోనే ఉన్న గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు కాలినడకన వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి న దుస్థితి నెలకొంది. మరీ ముఖ్యంగా కాలకృత్యాలను తీర్చుకొనేందుకు కూడా నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పాఠశాలలో మోటారు పనిచేయకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు బయటకు వెళ్తున్న దుస్థితి నెలకొంది. పాఠశాల సమీపంలో చుట్టూ ఏపుగా చెట్లు ఉండటంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 11గంటలు దాటినా తమకు టిఫెన్ పెట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ప్రతి ఆదివారం కూడా చికెన్ పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ తమకు కిచిడి పెడుతుండటంతో



తినలేకపోతున్నామని విద్యార్థులు తెలుపుతున్నారు. ఆదివారం ఏడోతరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థి స్వల్ప అస్వస్థతకు గురయ్యాడు. దీంతో పాఠశాల సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించి విద్యార్థిడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

అధ్వానంగా స్నానాల గదులు, మరుగుదొడ్లు




పాఠశాలలో స్నానాల గదులు, మరుగుదొడ్లు అధ్వానంగా తయారయ్యాయి. నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు బయటకు వెళ్లి కాలకృత్యాలను తీర్చుకుంటున్నారు. స్నానాల గదులకు డోర్లు కూడా లేకుండా ఉన్నాయి. పాఠశాలలోని కొన్ని ఫ్యాన్లు తుప్పుపట్టి పోయాయి. ఎప్పుడు కింద పడతాయోనని విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. కొన్ని గదుల్లోని మంచాలు తుప్పుపట్టిపోయాయి. రాత్రి సమయాల్లో లైట్లు కూడా సరిగా వెలగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. మరుగుదొడ్లను శుభ్రం చేసుకోవాలన్నా నీళ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. సమీపంలోని సిరిపురం గ్రామం నుంచి నీటి ట్యాంకర్ వస్తున్నప్పటికీ ఆనీళ్లు తమకు సరిపోవడం లేదని విద్యార్థులు తెలుపుతున్నారు. నీళ్లు లేకపోవడంతో సమయం ఎక్కువగా వృథా అవుతుండటంతోపాటుసమయానికి స్నానాలు, టిఫెన్లు, భోజనాలు చేయలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు మోటారును రిపేరు చేయించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ యాకూబ్‌ను వివరణ కోరగా... రెండురోజుల క్రితం పాఠశాలలోని మోటారు చెడిపోయిందని తెలిపారు. మోటారుకు మరమ్మతులు ఎక్కువగా ఉండటంతో సోమవారం నాటికి మరమ్మతులు



చేయిస్తామని చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సిరిపురం గ్రామం నుంచి నీళ్ల ట్యాంకర్లను తెప్పిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థి గతంలోనే అనారోగ్యానికి గురయ్యాడని, విద్యార్థికి ఆసుపత్రిలో వైద్యం చేయించి వారి తల్లిదండ్రులకు అప్పగించామని వివరించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ముమ్మాటికి తప్పే

### విచారణలో తేల్చిన విద్యాశాఖాధికారులు-ఉపాధ్యాయులపై చర్యలకు రంగం సిద్ధం

చింతకాని, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు విద్యార్థుల చేత తరగతి గదులు, టాయిలెట్స్ కడిగించడం ముమ్మాటికి తప్పేనని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 11న జాతీయ వార్త దిన పత్రికలో 'ఇదేమీ దౌర్భాగ్యం, విద్యార్థులా..' పనిమనుషులా అనే శీర్షికన కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో స్పందించిన విచారణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు వ్యవహరించిన తీరు తప్పేనని విచారణలో తేల్చి చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలకు రంగం సిద్ధం చేశామని వారు తెలిపారు.

## ఎయిడ్స్ రహిత భారత్‌ను నిర్మిద్ధాం



మధిరరూరల్, మార్చి 17, ప్రభాతవార్త:

ఎయిడ్స్ రహిత భారత్‌ను నిర్మిద్ధామని ఆలిండియా ఎన్‌జీవో అసోసియేషన్ డైరెక్టర్ కె.బాలరాజు అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డిగార్డెన్స్‌లో ఆర్‌కే సేవ పౌండేషన్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు, ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు సహాయం చేస్తున్నందుకు ప్రముఖ సామాజిక సేవకుడు, జానపద కళాకారుడు లంకా కొండయ్యకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసి సన్మానించారు. కొండయ్య ఏర్పాటుచేసిన ఎయిడ్స్ బులిటెన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, ఆర్‌కే పౌండేషన్ నిర్వాహకులు దోర్నాల జ్యోతి, రామకృష్ణ, ఆజాద్ యూత్ పౌండేషన్ డైరెక్టర్ మల్లిఖార్జున్, ఎన్‌జీవో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపం నూతన కమిటీ ఎన్నిక



మధిరరూరల్, మార్చి 17, ప్రభాతవార్త:

మధిరలోని శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణమండపం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2024-2025 సంవత్సరానికి గానూ కల్యాణమండప వార్షిక అధ్యక్షుడిగా సుగ్గల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, జయాకర్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురువెళ్ల కృష్ణ, నాళ్ల శ్రీనివాసరావు, వనమా ఝాన్సీలక్ష్మీ, పబ్బతి జగదీష్, వనమా వేణుగోపాలరావు, రంగా వెంకటేశ్వరరావు, వేముల తిరుపతిరావు, రంగా హన్మంతరావు, వనమా కిరణ్‌కుమార్, దాచేపల్లి ముత్యాలు, చారుగుండ్ల నరసింహమూర్తి, కుంచం కృష్ణారావు, పుల్లఖండం చంద్రశేఖర్, కపిలవాయి జగన్మోహన్‌రావు, పల్లపోతు ప్రసాదరావు, మహంకాళి శ్రీనివాసరావు, చల్లా సత్యనారాయణ, కోనా జగదీష్, సుగ్గల శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వేములపల్లి మల్లిఖార్జున్‌రావు, వేములపల్లి విశ్వనాథం, వజినేపల్లి నర్సింహారావు, వేముల వీరభద్రరావు, చేడే రామకోటేశ్వరరావు, కాజా చక్రధర్‌రావు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు వీరాస్వామికి నివాళి



బోనకల్, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కొంగర వీరాస్వామి (92) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సంస్మరణ సభను ముష్టికుంట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ పూలమాలవేసి నివాళ్లర్పించారు. వీరాస్వామి నీతి, నీజాయితీకి మారు పేరని కొనియాడారు. తుదిశ్వాస విడిచే వరకు ఎర్రజెండాతోనే కొనసాగి అమరుడయ్యారన్నారు. గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. కొంగర వీరాస్వామి, మాజీ సర్పంచ్ కొంగర రామయ్య సోదరులని, ఆయన బాటలో నడిచి సోదరుడికి అండగా నిలిచారన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారన్నారు. వీరాస్వామికి నివాళ్లర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఎం నాయకుల కందికొండ శ్రీనివాసరావు, దొప్పకొరివి, షేక్ నజీర్ కాంగ్రెస్ నాయకులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

## రజక సంఘాల ర్రాష వైస్‌చైర్మన్‌గా తమ్మారపు బ్రహ్మయ్య

బోనకల్, మార్చి 17, ప్రభాతవార్త



తెలంగాణ రజక సేవా సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన తమ్మారపు బ్రహ్మయ్య ను నియమిసూనత రాష్ట్ర కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తమ్మారపు బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇకనుంచి బాధ్యతలు స్వీకరించి రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా తనను నియమించినందుకు రజకుల అభివృద్ధికి రాష్ట్ర రజక సేవా సంఘం కమిటీ ఆదేశానుసారంగా పని చేస్తూ రజకుల అభివృద్ధికి పని చేస్తానని తెలిపారు. తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటానని, తనపై నమ్మకంతో వైస్ చైర్మన్‌గా నియమించిందని తెలిపారు. రజక సంఘాల రాష్ట్ర కమిటీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా అవకతవకలు జరిగితే రాష్ట్ర కార్యవర్గ తీర్మానం ప్రకారం తొలగించే అవకాశం ఉందని తెలిపారు. తనను నియమించినందుకు రాష్ట్ర చైర్మన బస్వరాజు శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం స్పోర్ట్స్, - ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ఛాలెంజర్స్ కప్ 2024 క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి మనిషిని ఒత్తిడి తగ్గించడానికి దోహదపడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తోట రాజు, వీరస్వామి, హుమాయున్, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చేకూరి వెంకట్, రాకేష్, హనుమంతు పాల్గొన్నారు.











**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సహకార సంఘం జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షుడిగా 'లంకా'



చంద్రుగొండ, మార్చి 17 - ప్రభాతవార్త: జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా ఉద్యోగ సంఘం ఎన్నికల్లో చంద్రుగొండ సీఈవో లంక నరసింహారావును రెండో సారి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార సంఘం జిల్లా కమిటీ సమావేశంలో సభ్యులందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పొన్నోజు ప్రేమాచారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా సయ్యద్ జిలాని, కోశాధికారిగా నడికట్టు వెంకటరమణారెడ్డి, కార్యదర్శిగా కొమ్మూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తడికమళ్ల జ్ఞానదాస్, కార్యవర్గ సభ్యులుగా మడిపల్లి వెంకటేశ్వర్లు, ముంజపు సత్యనారాయణ, పేరం తిరుపతిరెడ్డి, కొక్కిరేణి సైదులు, గజేంద్రుల హరిప్రసాద్, పోసం రాంబాబు, కోంపల్లి సునీల్‌గౌడ్, కలసాని సురేందర్‌రెడ్డి, పాల నాగేశ్వరరావు గౌడ్, పాండ్ల సారయ్య, గొండేల లక్ష్మీనారాయణ, మనిపల్లి విజయభాయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెండోసారి ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు లంక నరసింహారావు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో రెండోసారి నన్ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న సభ్యులందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమిక సహకార కేంద్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే ప్రాథమిక సహకార సంఘం బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## ఘనంగా బుడియాబాపు జాతర



జూలూరుపాడు, మార్చి 17 - ప్రభాతవార్త: మండలంలోని పాపకొల్లు గ్రామంలోని బంజారాల ఆరాధ్యదైవం శ్రీ బుడియాబాపు జాతర మహోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ ఆలయ ప్రధాన సాధు బానోత్ పాండు సాధువు వేడుకున్నారు. ఈ సందర్భంగా బానోత్ పాండు సాధువును శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ రాథోడ్, పాపకొల్లు ఎంపీటీసీ బానోత్ స్వాతి, ఒబీసీ ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు అరిగెల నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు ముల్లపాటి అప్పారావు, బదావత్ రమేష్‌లు పాల్గొన్నారు.

## జోగారావు ఇంట పిడమర్తి రవికి ఆతిథ్యం



కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త: మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు ఇంటికి తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి విచ్చేశారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై మాదిగ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జోగారావు ఆహ్వానం మేరకు ఆయన ఇంటిని సందర్శించి పలువురిని ఆత్మీయంగా పలకరించారు. అనంతరం పినపాక నియోజకవర్గంలోని మొండికుంట హరిజనబస్తీ, అశ్వాపురం, పినపాక, స్టేజి, బయ్యారంలో, ములుగు జిల్లా కేంద్రంలో జరిగేపడు మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు బయల్దేరి వెళ్లారు. ఆయన వెంట దేవరకొండ నరేష్ ఉన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలకు సన్నద్ధం కావాలి

**- ఎంపీటీసీ కొల్లుపద్మ**



లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులందరికీ ఆల్‌ది బెస్టు చెప్తూ టెన్షన్ పడకుండా ఉండాలంటే ప్రతీ విద్యార్థి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎంపీటీసీ కొల్లు పద్మ అన్నారు. శాఖాహార భోజనం, కొబ్బరిబోండాలు , పండ్లు, మంచినీళ్లు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తొందరగా నిద్రపోవాలని, నిదానంగా రైటింగ్ మంచిగా రాయాలి, అప్పుడే మీరు మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కోరుకున్నట్లు చాలా చక్కని మార్కులతో పాస్ అవుతారని, మనస్ఫూర్తిగా అందరికీ ఆమె ఆల్ ది బెస్టు చెప్పారు.

## నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - ప్రభాతవార్త: మండలంలోని మైలారం పంచాయతీ పరిధిలో ఉన్న మద్యగుంపు గొత్తికోయ గ్రామంలో నిరుపేదలకు దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్ ఆధ్వర్యంలో పాల్వంచ ప్రశాంత్‌నగర్ కాలనీ చర్చిపాస్టర్ దయానిధి సహకారంతో గర్భిణీ, బాలింతలకు బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీడీపీవో మేరీ, ఆకాష్, రాంబాబు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్, షాదీఖానా యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా నయీంఖురేషి



కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త: కొత్తగూడెం షాదీఖానా, ఉర్దూఘర్ యాజమాన్య నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా నయీంఖురేషి ఎన్నికయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆదివారం నయీం ఖురేషితో పాటు నూతన కమిటీ నాయకులుగా మహమద్ అహ్మద్, మహ్మద్ షరీఫ్, అబ్దుల్ ముఖీద్ సటే, ఎండీ రుక్షణాలకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. షాదీఖానా, ఉర్దూఘర్ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, పేద కుటుంబాలు శుభ కార్యాలు జరుపుకునేందుకు అందుబాటులో ఉన్న షాదీఖానా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోందని, దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పేద కుటుంబాలకు అందుబాటులో తేవాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు. ఈ సందర్భంగా తమకు బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జనక్ ప్రసాద్‌కు అభినందనలు తెలిపిన రజాక్




కొత్తగూడెం, మార్చి 17 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డు కార్పోరేషన్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్‌ను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు ఆల్‌దిబెస్టు చెప్పిన ఎంపీపీ



లక్ష్మీదేవిపల్లి, మార్చి 17 - ప్రభాతవార్త: సోమవారం నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎంపీపీ భూక్యా సోనా ఆల్ ది బెస్టు చెప్పారు. విద్యార్థులు ఎవరు టెన్షన్ పడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పరీక్షాకేంద్రాలకు ముందుగా చేరుకొని ఒత్తిడి లేకుండా రాయాలని అన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 17 - (ప్రభాతవార్త):



పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ కలెక్టర్ ప్రియాంక ఆల ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు., సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు. పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షాకేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అత్యవసర వైద్య కేంద్రాలు, సురక్షిత తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పొదెంను మంత్రి వర్గంలోకి తీసుకోవాలి



పినపాక, మార్చి 17, (ప్రభాతవార్త)

మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం అసహనం వ్యక్తం చేశారు. ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని 40 సంవత్సరాలుగా పని చేసిన పొదెం వీరయ్యకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టడంపై రాష్ట్ర పార్టీపై నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎన్నో సంవత్సరాల నుంచి తాను పార్టీకి సేవలు చేసుకుంటూ వస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తన సీనియార్టీని దృష్టిలో పెట్టుకుని గౌరవ ప్రదమైన పదవి ఇవ్వాలన్నారు. పార్టీ గెలుపు కోసం ఎన్నో కార్యక్రమాలు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేపట్టారన్నారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులను ఎరచూపినా పార్టీని నమ్ముకున్న ఏకైక వ్యక్తి పొదెం వీరయ్య అన్నారు. ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించిన ఘనత ఆయనదని, అటువంటి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిని ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, కొండేరు సంపత్, పడిగె భద్రి, కొంపెల్లి నాగేష్, పూజారి సాయి పాల్గొన్నారు.

## పిఎసిఎస్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):

బూర్గంపహాడ్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ జిల్లా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా లంక నరసింహారావు, ఉపాధ్యక్షులుగా పొన్నోజు ప్రేమ చారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా నడికట్టు వెంకటరమణారెడ్డి, గౌరవ సలహాదారుగా సయ్యిద్ జిలాని, కార్యదర్శిగా కొమ్మిురి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కటుంబానికి ఆక్సీజన్ యంత్రం అందజేత



పాల్వంచ, మార్చి 17 - (ప్రభాతవార్త):

నిరుపేద కుటుంబంపై మోయలేని ఆర్థిక భారం పడింది. రోడ్డుపక్కన చిన్న టీ స్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబ పెద్దకు ఊపిరితిత్తులు పాడైపోయి ఊపిరి పీల్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అయితే హైదరాబాద్‌లో చికిత్స చేయించిన తర్వాత కొత్తగూడెం తీసుకొచ్చారు. కొత్తగూడెం వైద్యుల సలహా మేరకు ప్రతీ రోజు ఆక్సీజన్ అందించాలని తెలియజేయడంతో వారు వెంటనే చలువాది ట్రస్టు, ఆర్యవైశ్య మహాసభను సంప్రదించారు. ఆర్యవైశ్య మహాసభ మిత్రులు స్పందించి రూ.25 వేలు విలువ చేసే ఆక్సీజన్ తయారీ మిషన్‌ను ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, సంక రామారావు, తాటికొండ సురేష్, మసాలా శ్రీనివాస్, అంగులూరి ప్రసాద్, జగన్మోహన్‌రావు, రవికిరణం, పసుమర్తి నాగేశ్వరరావు, లక్ష్మీ ఐరన్, పెనుగొండ కార్తీక్, చారుగుండ్ల రమేష్, తాటిపల్లి ఉమా పాల్గొన్నారు.

## రైల్ మిల్లుల అధినేత కృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ క్రైం, మార్చి 17 - (ప్రభాతవార్త):



ప్రముఖ వ్యాపారస్తులు, పాల్వంచ పట్టణంలోపలు రైస్ మిల్లుల యజమాని నరిగే రామకృష్ణారావు (మిల్లు కృష్ణ) ఆదివారం మరణించారు. పాల్వంచ పట్టణ పరిధి మార్కెట్ ఏరియాలోని ఆయన నివాసంలో మృతదేహానికి డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమారులు నరిగే శ్రీనివాసరావు, రమేష్, రవీందర్, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. వ్యాపార రంగంలో మిల్లు కృష్ణ సేవలను కొత్వాల కొనియాడారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



పాల్వంచ రూరల్, మార్చి 17 - (ప్రభాతవార్త):

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన



పెద్దమ్మతల్లిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఈవో సుదర్శన్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, గంధం వెంగళరావు, సంకా వెంకటరామారావు తదితర ఏర్పాట్లు చేశారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## తోగ్గూడెంలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట



ములకలపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త :

మండల పరిధిలోని నర్సాపురం పంచాయతీ తోగ్గూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ఠా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఆలయకమిటీ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం టేకులగుంపులో పాండ్ర రమేష్‌కుమార్తె ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా మాధారం పంచాయతీ రామాంజనేయపురం రాజరాజేశ్వరి ఆలయంలో భిక్ష కుమార్తె అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి



పాల్వంచ అర్బన్, మార్చి 17 - (ప్రభాతవార్త):

ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి అల్లూరి సెంటర్‌లోని వరలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వావ్ హెల్త్ సేవలను కొత్వాల ప్రారంభించారు. మనం తినే ఆహారం వల్ల శరీరంలో కొవ్వు అధికరంగా పెరిగి అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వాటికి వావ్ హెల్త్ యాప్ ద్వారా చెకప్‌లు నిర్వహిస్తూ ఆరోగ్య సేవలను అందించే కార్యక్రమానికి నిర్వాహకులు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాడిశ శంకర్‌రావు, ప్రవీణ్‌కుమార్, హుస్సేన్, బంగారం వర్తక సంఘం అధ్యక్షుడు పసుమర్తి రాము, వరసతక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, మల్లెల ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కొండం వెంకన్న, పులి సత్యనారాయణ, శాంతి వర్ధన్, గండు భరత్, కాపర్తి వెంకటాచారీ, కేశబోయిన కోటేశ్వరరావు, గల్లా శోభన్‌బాబు, ఉపాధిహామీ రంగా, బుడగం రవిలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ వర్ధంతిని జయప్రదం చెయ్యండి

చర్ల (ప్రభాతవార్త):

వలస పాలకులను తరిమికొట్టిన సింహ స్వప్నం భగత్ సింగ్ అని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ అన్నారు. బ్రిటిష్ వలస పాలకుల వెన్నులో వణుకు పుట్టించే వీర కిషోరం భగత్ సింగ్ అని పేర్కొన్నారు. మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతిని విజయవంతం చేయాలని విద్యార్థులకు, యువకులకు, నిరుద్యోగులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి రాజు, రాంబాబు, రమేష్, వంశీ, చంటి, చందు, ఆజాం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పది'కి అంతా సిద్ధం

- నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు
- జిల్లాలో 73 కేంద్రాల ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా 12,341 మంది విద్యార్థులు
- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 141 సెక్షన్ అమలు
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు




| తేదీ | పరీక్ష (ఉదయం9.30-12.30 వరకు) |
|---|---|
| 18.3.24 | తెలుగు |
| 19.3.24 | హిందీ |
| 21.3.24 | ఇంగ్లీష్ |
| 23.3.24 | గణితం |
| 26.3.24 | భౌతికశాస్త్రం |
| 26.3.24 | రసాయనశాస్త్రం |
| 28.3.24 | సాంఘికశాస్త్రం |
| 30.3.24 | |

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 17 - ప్రభాతవార్త:**

పదో తరగతి పరీక్షలు ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి ప్రరారంభం కానున్న దృష్ట్యా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, పరీక్షలుగా సజావుగా నిర్వహించేలా జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో సర్వం సిద్ధం చేశారు. గత ఏడాది ఇతర జిల్లాల్లో పేపర్ లీకై వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. అయితే జిల్లాలో అలాంటి పరిస్థితి తలెత్తకుండా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రాలను సెల్‌ఫోన్ రహిత సెంటర్లుగా మార్చాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇన్విజిలేటర్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు కేంద్రాల్లోకి తీసుకెళ్లవద్దంటూ ముందుగానే సమాచారం అందించారు. జిల్లాలో గత ఏడాది 12,481 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 9801 మంది (78 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేశామని, ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారులు చెపునతన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, సీసీ కెమేరాలు, గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు.

**- జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలు...**

జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహన కోసం మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 73 మంది డిపార్ట్‌మెంట్ అధికారులతో పాటు కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, రూట్ అధికారులను నియమించారు. 720 మంది ఇన్విజిలేటర్లు, ఐదు బృందాల ఫ్లయింగ్ స్క్వాడ్‌లు విధులు నిర్వహిస్తారు. ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహనం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అయితే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవాలని, ఇందుకోసం మారుమూల ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12,341 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా, 59000 మంది బాలురు, 6441 మంది బాలికలు ఉన్నారు. వీరికోసం 73 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాలను 23 పోలీస్ స్టేషన్లలో భద్రపర్చారు.

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్...**

జిల్లాలో ఏర్పాటు చేసిన 73 కేంద్రాల పరిసరాల్లో పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయనున్నారు. కేంద్రాల సమీపంలోని జిరాక్సు సెంటర్లను మూసివేయనున్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తునడుమ విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లోనికి అనుమతిస్తారు. బాలికలను తనిఖీ చేసేందుకు మహిళా కానిస్టేబుళ్లతో పాటు మహిళా ఉపాధ్యాయులను ఏర్పాటు చేయనున్నారు. సెల్‌ఫోన్లతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించేది లేదని అధజకారులు స్పష్టం చేశారు.

**- ఇక సత్తా చూపించాల్సింది మీరే...**

ఇంత వరకు ఉపాధ్యాయులు చేయాల్సినవన్నీ విద్యార్థులకు చేశారు. చెప్పాల్సిన అన్ని సూత్రాలు, లెక్కలు, పాఠాలు, త్వరగా గుర్తించుకునే విషయాలు అన్నింటిని బోధించారు. ఇక సత్తా చూపించాల్సింది మీరేనంటూ విద్యార్థులకు సూచనలు చేస్తున్నారు. పరీక్షలకు మధ్య ఒకరోజు సెలవు రావడంతో ఆయా సబ్జెక్టుల విషాలను పునఃశ్చరణ చేస్తూ చక్కగా విద్యార్థులు ప్రిపేర్ కావొచ్చు. సమయం వృదా చేయవద్దని ఇప్పటికే ఉపాధ్యాయులు సూచించారు. చక్కని ఆహార నియమాలను పాటిస్తూ ఆరోగ్య పరిరక్షణా గావిస్తూ దృఢ సంకల్పంతో సిద్ధపడండి.

**- ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి : డీఈఓ వెంకటేశ్వరచారీ**



ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి టెన్షన్‌కు గురికావొద్దు. ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాం. మొత్తం 12,341 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షా సమయం కంటే గంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. గత ఏడాది కంటే మెరుగైన ఉతీనతర్ణత సాధించేందుకు తగిన కసరత్తు చేశాం. విద్యార్థులు మంచిగా పరీక్షలు రాయాలని ఆల్‌దిబెస్టు చెప్పారు.

# అస్తవ్యస్తంగా మొండికుంట డ్రైనేజీ నిర్మాణ పనులు

**-దోమల నిలయాలుగా విరాజిల్లుతున్న వైనం**

**-గ్రామస్తులు ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ నిర్లక్ష్య సమాధానం**





**అశ్వాపురం,మార్చి17,ప్రభాతవార్త**

మండలపరిధిలోని మొండికుంటకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు 98లక్షల రూపాయలు మంజూరుకాగా సారపాకకు చెందిన కాంట్రాక్టర్ గతసంవత్సరం జూన్ చివరివారంలో పనులు ప్రారంభించారు. డ్రైనేజీ నిర్మాణపనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేయడంతో మురికినీరు నిల్వవుండి భరించరాని దుర్వాసన వెదజల్లుతూ దోమల నిలయాలుగా మారడంతో రాత్రివేళలో డ్రైనేజీ సమీప దుకాణాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రివేళలో దుకాణాల వద్దకు వెళ్ళే కొనుగోలుదారులు డ్రైనేజీలో పడతామేమోనని భయపడుతున్నారు. డ్రైనేజీ నిర్మాణపనులు అసంపూర్తిగా వుండటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి పడమర భాగానవున్న 500మీటర్ల డ్రైనేజీని సెంటర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నుండి వాలునుబట్టి సగభాగం డ్రైనేజీని దక్షిణ దిశగా వుండే మల్లయ్య మోరీ వాగులో కలుపగా,సగభాగాన్ని ఉత్తరదిక్కుగా వుండే కరణం వాగులో కలిపారు.గ్రామానికి తూర్పుభాగాన వున్న 500మీటర్ల డ్రైనేజీ మొండికుంట సెంటర్‌లోని రామచంద్రాపురం రోడ్డు నుండి సగభాగం డ్రైనేజీని మల్లయ్య మోరీ వాగులో కలుపగా సగభాగం కాసరబాద కాంప్లెక్స్ నుండి నెల్లిపాకబంజర రోడ్డు దాటి కరణం వాగులో కలపాల్సివుండగా డ్రైనేజీపై కరెంటు స్తంభాలు వుండటంతో ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలయింది.డ్రైనేజీపై వున్న కరెంటు స్తంభాలను తొలగించి మరలా పునరుద్దరించేందుకు విద్యుత్‌శాఖ అధికారులు 3.65లక్షల రూపాయలు ఖర్చవుతాయని అంచనావేసి కాంట్రాక్టర్‌కు రోడ్లు భవనాల శాఖకు ఎస్టిమేషన్ కాపీ అందజేయగా కాంట్రాక్టర్ విద్యుత్‌శాఖకు డబ్బులు చెల్లించకుండా కరెంటు స్తంభాలను తొలగించి పునరిద్దరించడం అగ్రిమెంట్‌లో లేదని స్తంభం నుండి స్తంభం మధ్య డ్రైనేజీ గోడలు కట్టి స్తంభాలు వున్నచోట వదిలివేసి కూసుకుంట్ల కాంప్లెక్స్ వరకు పనులుచేసి ఆపడంతో ఎక్కడినీరు అక్కడే నిల్వవుండి దుర్గంధం వెదజల్లుతోంది.గ్రామ పడమర భాగానవున్న డ్రేనేజీ నిర్మాణంపై పూర్తిస్థాయిలో స్లాబ్ వేయకుండా మధ్యమధ్యలో ఎక్కువ ఖాళీలు వుండటంతో చెత్తచెదారం రాళ్ళు పడి నీరు పారక దుకాణదారులకు అసౌకర్యంగా వుంది.డ్రైనేజీ పనులపై అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్‌ను గ్రామస్తులు అడిగితే మీ ఇష్టం వచ్చినవాళ్ళకు చెప్పుకోండని దురుసుగా సమాధానమిస్తున్నట్లు,అదే కాంట్రాక్టర్ మల్లెలమడుగు నుండి ఆనందాపురం బిటిరోడ్డు నిర్మాణపనులు చేపడుతుండగా,శంకుస్థాపన చేయడానికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే పాయం దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళారు.మొండికుంట సెంటర్‌లో వేసవిలోను వర్షాకాలం కన్నా అధికంగా దోమలు వుంటున్నందున కాంట్రాక్టర్ స్పందించి వెంటనే డ్రైనేజీ నిర్మాణపనులు పూర్తిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్

**-తొలగిస్తున్న పార్టీల ఫ్లెక్సీలు**

**భద్రాచలంటౌన్, మార్చి17,ప్రభాతవార్త :**



లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణంలోని వివిధ గ్రామాలలో ఆదివారం అధికారులు ఎన్నికల కోడ్ అమలుపై దృష్టి సారించారు. వివిధ పార్టీల ఫెక్సీలను తొలగించారు. గోడలపై రాసిన పెయింటింగ్‌లను, వివిధ పార్టీల ప్రజాప్రతినిధుల ఫోటోలను కార్యాలయాల్లో ఉండకుండా తొలగించారు. విగ్రహాలకు, స్థూపాలకు ముసుగులు వేశారు. కలెక్టర్, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారి కే.చంద్రశేఖర్, మేజర్ గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరాలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

ఖమ్మంలీగల్, మార్చి17, ప్రభాతవార్త:- ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్.జగ్జీవన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 3,97,227 కేసులు పరిష్కర మయ్యాయి. లోక్ అదాలత్ విజయవంతానికి గాను సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా గత నెలలోనే జాతీయ లోక్ అదాలత్ బెంచిలను ఏర్పాటు చేయగా మార్చి1 నుంచి ముందస్తు లోక్ అదాలత్ పరిష్కారాలు ప్రారంభ మయ్యాయి. మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కె.ఉమాదేవి 541 విద్యుత్ చౌర్యం కేసులను పరిష్కరించారు. మూడవ అదనపు జిల్లా జడ్జి డి.రాంప్రసాదరావు మోటరు వాహన ప్రమాద కేసులు 55కేసులను పరిష్కరించి బాధితులకు రూ1.02కోట్ల నష్టపరిహారం



ఇప్పించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ జావేద్ పాషా సివిల్ కేసులను పరిష్కరించడంతో పాటు న్యాయసేవా సంస్థ కార్యదర్శి హోదాలో వివిధ బెంచిలను సమన్వయ పరిచారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.గోపికా నాగ శ్రావ్య సైబర్ క్రైం కేసులను, బ్యాంకు కేసులతో పాటు మొత్తం 70కేసులను పరిష్కరమయ్యాయి. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై.బిందు ప్రియ లోక్ అదాలత్ నిర్వహించి 1858 కేసులు పరిష్కరించారు. మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.మాధవి 312 కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఆర్.శాంతిలత 128 పరిష్క రించారు. మొబైల్ మెజిస్ట్రేట్ బి.రజని అధ్యక్షత వహించిన లోక్ అదాలత్ బెంచి 312 కేసులను పరిష్కరించారు. ద్వితియశ్రేణి మెజిస్ట్రేట్ సయ్యద్ సలీం ట్రాఫిక్ కేసులు తదితర పెట్టికేసులు 392510 కేసులను పరిష్క రించారు. సత్తుపల్లిలో 1052కేసులు, మధిరలో 680కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాదిరాజు లక్ష్మీనారాయణ, ఎ.విజయరాఘవ, జి.అమర్ నాథ్, వి.అరుణ, ఆర్.వెంకట్, జి.ప్రవీణ్ కుమార్, కె.వి.వి.లక్ష్మి, పి.ఇందిర, ఎస్.జనార్ధన్‌లు లోక్ అదాలత్ సభ్యులుగా వ్యవహరించారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**

## కట్టపల్లి భవానికి పలువురు నివాళులు

కార్పొరేషన్, మార్చి17, ప్రభాతవార్త:- నగరంలోని శాంతి నగర్ హైస్కూల్ అండ్ కాలేజి పూర్వ విద్యార్థుల సంఘ బాధ్యుడు సిహెచ్ భవాని ప్రసాద్ అత్తగారైన కట్టపల్లి భవాని ఆకాల మరణం చెందారు. వారి మరణవార్త విని భవాని ప్రసాద్ భార్య ఉషరేఖ తన తల్లికి తల కొరివి పెట్టి తనను పెంచినందుకు ఆమె రుణం తీర్చుకున్నారు. దీనికి ఒక మహిళ తల కొరివి పెట్టడం గొప్ప విశేషమని పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మన సంఘ గౌరవ అధ్యక్షులు కర్నాటి కృష్ణ, అధ్యక్షులు బోగిరి, వుమ్మనేని రాంబాబు, అనుసూరి చంద్రశేఖర్ నివాళులు అర్పించారు.





## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**-ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేట



పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 175 మంది విద్యార్థులు, టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 150 మంది విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 సూపరిండెంట్లు 4డి ఒలు, 46 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్‌లలో సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాలు ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడంతో విద్యార్థులకు 9:35 గంటల వరకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

# తప్పుడు పాస్‌పుస్తకాన్ని వెంటనే రద్దు చేయాలి

**బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో బాధితుడు సిద్ది శ్రీనివాసరావు**

ఖమ్మం, మార్చి17, ప్రభాతవార్త:- తాత తండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్‌బుక్‌లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాధీనంలో ఉన్న 33కుంటల భూమి పాస్‌బుక్‌లోకి ఎంటర్ కాలేదని, ఆ భూమి మా వారసత్వంగా ఉన్నదని అట్టి భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన మొరిమేకల వెంకట నారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామంలోని 14వ డివిజన్‌కు చెందిన సిద్ది శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామం ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వేనెం:230లో 7ఎకరాల 28కుంటల పట్టా భూమి ఉన్నది. సరిహద్దులు కలిగి స్వాధీనంలో ఉన్నటువంటి 33కుంటల భూమి పాస్‌బుక్‌లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు ధృవపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి ఫోర్జరి సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు.

గతంలో పనిచేసిన ఖమ్మం అర్బన్ తహశీల్దారు ఎటువంటి డాక్యుమెంట్లు పరిశీలించకుండా మొరిమేకల వెంకటనారాయణకు పాస్‌బుక్‌లు ఇచ్చారని ఇది సరైన పద్ధతి కాదని సిద్ది శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు



విరుద్ధంగా తదుపరి తహశీల్దార్ 2021వ నాల కన్వర్షన్ చేశారని దాని ఆధారంగా లోకేషన్ మార్పు చేసి బోరు, ఇల్లు, ఉన్నా కూడా చూపించకుండా ఎటువంటి ఎల్ఆర్ఎస్ పర్మిషన్ లేకుండా తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ధరణిలో ఉన్న లోపాలను ఆసరాగా చేసుకొని పథకం ప్రకారం ఆ భూమి తనకు దక్కకుండా పోతుందని తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం ఎంత వరకు సబమని ఆరోపించారు. జరిగిన పరిణామాలపై 2023 డిసెంబర్ 13న కోర్టు ఆదేశాల మేరకు సదరువ్యక్తి, తన కుమారుడుపై 479/2023న వారిపై ఎఫ్ఐఆర్ కేసు నమోదు అయిందని తెలిపారు. జనవరి3, 2024న తన కుమారుడికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇట్టి విషయంపై సదరు వ్యక్తులను విచారించి కఠినచర్యలు తీసుకోవాలని వారి నుంచి నాకు ప్రాణహాని ఉందని అనుక్షణం భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా జారీ చేసిన పాస్‌బుక్‌ను తక్షణమే రద్దు చేయాలని తప్పుడు కేసులు మాపై బనాయించి మాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. సాక్షులు వల్ల మాకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేసి నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## భావనర్ఘురి పుస్తకావిష్కరణ

ఖమ్మం కల్చరల్, మార్చి17, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనాఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీచౌక్‌లోని సూర్యాప్లాజాలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య ఆవిష్కరించారు. తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తికి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తులసి రామానుజచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్ని సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీఆర్ పురుషోత్తమరావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొండ్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు

**పరీక్షలు రాయనున్న 331 విద్యార్థులు**

చర్ల ప్రభాతవార్త: నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల సత్యనారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాల రెండు సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జుంయ్‌లాల్ తెలిపారు. చర్ల ప్రభుత్వ పాఠశాలలో 235 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా సత్యనారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 96 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయని విద్యార్థులు సమయానికి హాజరుకావాలని సూచించారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించబడునని, ఐదు నిమిషాల తర్వాత వచ్చిన వారిని లోనికి అనుమతించడం జరగదని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరిండెంట్‌గా పి.వి.రమణ, సత్యనారాయణపురం చీఫ్ సూపరిండెంట్‌గా టి.బేషమ్మను నియమించడం జరిగిందని తెలిపారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యం

**-దళితులను ఐక్యంచేసి ఉద్యమిస్తాం**

**-బీజేపీకి ఓటేస్తే నష్టపోతాం**

అశ్వాపురం,మార్చి17,ప్రభాతవార్త.

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12శాతం రిజర్వేషన్‌లు దక్కేంతవరకు విశ్రమించేదిలేదని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పోరేషన్ మాజీచైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని మాదిగల సమ్మేళంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 2014జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తే అప్పటికీ ఇప్పటికీ మాదిగల జనాభాలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయన్నారు.కులగణన చేపట్టి ప్రస్తుత జనాభా ప్రాతిపదికన మాదిగలకు రిజర్వేషన్లు కేటాయించాలన్నారు.ప్రధాని నరేంద్రమోడీ అయోధ్యలో రామమందిరం




నిర్మించి ఓట్లు అడుగుతున్నారని అదేసమయంలో మాదిగల వర్గీకరణ చేపట్టి ఓట్లు అడగాలని అన్నారు.కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ఓ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ తమవల్లే సాధ్యమని చెప్పిన మోడీ కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.బీజేపీ మరోసారి మాదిగలను మోసంచేసి ఓట్లు అభ్యర్థించడం దుర్మార్గమైన చర్యగా అబివర్ణించారు.మేధావులు విద్యావంతులు మాదిగలను బీజేపీకి ఓటు వేయకుండా చైతన్యపరచాలన్నారు.రానున్న రోజుల్లో మాదిగలను ఐక్యంచేసి ఉద్యమిస్తామన్నారు. విద్యార్థి దశ నుండే తాను మాదిగల హక్కులకోసం పోరాడానని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడిగా కేసీఆర్‌తో కలిసి ఉద్యమించానన్నారు. ఉద్యమ సమయంలో తనపై అనేక కేసులు నమోదయ్యాయని రాష్ట్ర సాధనలో తనతోపాటు అనేకమంది విద్యార్థులు అహర్నిశలు కష్టపడ్డారన్నారు. త్వరలో సంగారెడ్డిలో మాదిగల రిజర్వేషన్ల సాధనకై భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్ మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మిరియాల నర్సింహారావు మాదిగ సంఘం సీనియర్ నాయకుడు సోంపల్లి తిరుపతి ఎంజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు కొడారి వెంకటేశ్వర్లు గద్దల గౌతమ్ భానుప్రసాద్ చందూ పొడుతూరి ప్రసాద్ చుంచు ప్రదీప్ దేవమణి చెరుకుపల్లి దుర్గారావు గొల్లపల్లి నరేష్ రాజశేఖర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

అశ్వాపురం,మార్చి17,ప్రభాతవార్త.



మార్చి 18నుండి జరిగే పదవతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం పిద్ధం చేసినట్లు ఇంచార్జ్ ఎంఈఓ వీరస్వామి తెలిపారు.మండలంలోని అశ్వాపురం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.పరీక్షలకు మండలంలోని 5పాఠశాలల నుండి 131మంది విద్యార్థులు,84మంది విద్యార్థినిలు మొత్తం 215మంది హాజరవుతారని,కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామని సీసీ కెమేరాలు అమర్చినట్లు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు 5నిమిషాల ఆలస్యం నిబంధన సడలించినట్లు తెలిపారు.

## బాధితుడికి పోగొట్టుకున్న మొబైల్ అందజేసిన పోలీసులు

అశ్వాపురం,మార్చి17,ప్రభాతవార్త.



మండలకేంద్రానికి చెందిన గురజాల శ్రీను గత మూడు నెలలక్రితం తన మొబైల్ పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడి వివరాలు నమోదుచేసి ఆధునిక టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను గుర్తించి ఆదివారం సీఐ జి అశోక్‌రెడ్డి చేతులమీదుగా బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా చోరీకి గురైనా ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా తిరిగి ఫోన్‌ను పొందవచ్చున్నారు. మండలంలో ఎవరికైనా విలువైన వస్తువులు అనుమానిత వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని తెలిపారు. రైటర్ మురళి పాల్గొన్నారు.

## సింగరేణి ఆదివాసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని తోగ్గూడెం సమ్మక్క సారలమ్మ గుడి ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సింగరేణి ఆదివాసీ ఉద్యోగులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య, పీకేఓసీ అండర్‌మేనేజర్ వాడె అప్పారావు ఆదివాసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి కోసం కాదు..చేపల కోసమే ఇదంతా!

కరకగూడెం,ప్రభాతవార్త:



చెరువు చేప అంటే ఇష్టం లేనిదెవరికి చెప్పండి.ఇక చేపలు కొనక్కరలేకుండా ఫ్రీగా వస్తున్నాయంటే...అసలు చెప్పక్కర లేదు కూర వండుదామా లేదా పులుసు చేసకుందామా అనుకుంటూ పరుగులు తీస్తారు.ఇదిగో ఇదీ అలాంటి సంఘటనే.. వేసవికాలం కాలం కావడంతో చెరువులు ఎండి పోతున్నాయి దీంతో చెరువులో చేపలు ఇట్టే చేతికి చిక్కేస్తున్నాయి.కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామ శివారులోనిఉన్న చెరువులో నీరు అడుగంటి పోవడంతో ఆదివారం ఉదయం ప్రజలు చేపల వేటుకు దిగారు.తాటిగుడెం గ్రామంతో పాటు మండలంలోని వివిద గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున చెరువు వద్దకు చేరుకున్నారు.వలలతో చెరువులోని గుంతల్లో ఉన్న నీటిలో దిగారు.మగవారితో పాటు మహిళలు సైతం వలలు,చీరలు చేత పట్టి చేపల వేటకు దిగారు.వలలు,చీరలకు చిక్కిన చేపలను పట్టుకున్నారు.చేరువులో పద్ద ఎత్తున చేపల వేటకు దిగిన వారితో చెరువులో ఎటు చూసిన జన సందోహం నెలకొంది.చేరువు కట్టపై నుంచి వెళ్లేవారు చేపలకోసం వచ్చివారిని చూసి ఆశ్చర్యపోయారు.తీరుబడిగా వెళ్లోచ్చనుకున్నవారు తాము కూడా చెరువులోకి దిగి చేపల వేట మొదలెట్టారు.ఉచితం అనే మాటకు ఎంత విలువుందో చూశారా

## మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలి

**-పినపాక ఎమ్మెల్యేకు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17 :



మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారిపై లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో ప్రమదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని బొగ్గు లారీలు రాత్రింభవళ్లు తిరిగుతున్నాయని రహదారి చీకటిగా ఉండటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. వి.జానయ్య, పి.సంజీవరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు

**-మణుగూరులో 5 పరీక్ష కేంద్రాలు**

**-హాజరు కానున్న 860 మంది విద్యార్థులు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17:



10వ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమై ఈ నెల18 నుండి వచ్చే నెల 2 వరకు జరగనున్నాయి. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మణుగూరు మండల కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాల్లో 860 మంది విద్యార్థులు పరీక్షకుహాజరుకానున్నారు. మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్, ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్, సింగరేణి హైస్కూల్, శ్రీ సత్యభాస్కర్ హైస్కూల్, శ్రీచైతన్య హైస్కూళ్లలో విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో సుమారు 70 మంది సిబ్బంది పరీక్షలు పర్యవేక్షించనున్నారు. ప్రతి కేంద్రంలో సీఎస్, డీవోతోపాటు ఇన్విజిలెటర్లు, క్లర్క్, అంటెండర్లు ఉంటారు. విద్యార్థులకు ఉదయం9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు 8:30 గంటలకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని మణుగూరు మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి తెలిపారు.

## 28న మణుగూరు కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17 :

ఈ నెల 28న మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, న్యాయవాది జి.వెంకటరత్నం, సహాయ ఎన్నికల అధికారి మధు ఆదివారం తెలిపారు. ఈ నెల 18న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ఈ నెల 28న పోలింగ్, ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టులు ఏర్పాటు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 17 :




పినపాక నియోజకవర్గంలో ఆదివారం మూడు ఎస్ఎస్‌టి చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆదివారం ఈ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు.

# భూ రక్షణకు నేడు ఆమరణ నిరాహార దీక్ష

**-విలేఖరి హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నాడు**

**-కొన్ని నెలల నుండి విలేఖరి మట్టిని విక్రయిస్తున్నా పట్టించుకొని అధికారులు**

**-అందుకు వత్తాసు పలుకుతున్న డిఈఈని సస్పెండ్ చేయాలి**

**-ముస్లిం జెఎసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్**



*మహబూబాబాద్,మార్చి17,ప్రభాతవార్త*

ముస్లింల భూ రక్షణకై నేటి నుండి నిజాంచెరువు సమీపంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ముస్లిం జెఎసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఎఫ్‌టిఎల్‌లోని నెక్లెస్ రోడ్డు తొలగించాల్సి ఉండగా దాన్ని తొలగించక కేవలం 669సర్వే నెంబర్ గల ముస్లింల భూమిలో సుమారు 20నుండి 30లక్షల విలువ చేసే మట్టిని డిఈఈ ఒ విలేకరితో కలసి రాత్రి వేళల్లో జెసిబితో మట్టిని త్రవించి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై నెలరోజుల క్రితమే జిల్లా ఈఈకి, ఎస్.ఈకి వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసినా డిఈఈపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. విలేఖరి వృత్తిలో ఉండి హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టించాలని చూడడం విలేఖరి వృత్తికే మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. చెరువుకు పడమర ఉన్న భూములు కొన్న పేద, మద్యతరగతి ప్రభుత్వ ఉద్యోగులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టడం, వారి పట్టా భూమిని తప్పుడు మ్యాపులతో ఎఫ్‌టిఎల్‌లో చూపించడం దారుణమన్నారు. ఇరిగేషన్‌లోని కొంతమంది అధికారులు, కుల సంఘాలలోని ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురిచేయరాదని ఇదే కొనసాగితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణలో ముస్లింలు ఏకపక్షంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేయడం జరిగిందని అలాంటి ముస్లింలు నేడు ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకోవడం అత్యంత బాధాకరం అన్నారు. ముస్లింల భూరక్షణకై అట్టి భూమిలో నిర్మించబోయే షాదీఖాన కొరకు తాము ఎంతకైనా పోరాడుతామని అన్నారు. ఇప్పటికైనా సంబందిత డిఈఈ, విలేఖరిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తుల కర్తవ్యం కావాలి

**-యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి**



*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం గడ్డం నాగార్జున అధ్యక్షతన హన్మకొండ కిషన్‌పురలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యంసిపిఐ(యు) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర అంశం మతోన్మాదం, ఫాసిజమని ఇది బిజెపి పాలిస్తున్న ఏ పది సంవత్సరాలలో మరింత బలపడిందని రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించడమే సామాజిక, వామపక్ష శక్తులు తక్షణ కర్తవ్యమని అన్నారు. నేడు వామపక్ష సామాజిక శక్తుల చైతన్య కార్యక్రమాలు బలహీనత వలన దేశంలో మతోన్మాదం ఫాసిస్టు విధానాలతో ప్రజలను విచ్చిన్నం చేసే పాలకులు పుట్టుకొస్తున్నారని అన్నారు. దేశంలో మతం కులం పేరుతోనే కాకుండా ఆర్థిక విధానలతో ప్రజలను దీనస్థితి కూడా చేరుస్తున్నారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో బిజెపి యొక్క మత ఆర్థిక విధానాలను బలపరిచిన రాజకీయ పార్టీలు కూడా ప్రజలను దేశాన్ని విభజించు పాలించనే విధంగా ఉన్నాయని బిజెపి దాని బలపరిచే పార్టీల విధానాలను రాభోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎండకట్టాలని ప్రజలను చైతన్యం చేసే సామాజిక వామపక్ష శక్తుల కర్తవ్యం మరింత కొనసాగాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ బిఎల్‌ఎఫ్‌తోనే రాజకీయ ప్రత్యామ్నాయం అని అన్నారు. పది సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో అగ్రవర్ణాల ఆదిపత్యానికి ప్రజల ఆకాంక్షను అంటగట్టిందని ఆరోపించారు. సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను దూరం పెట్టిందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బజరంగ్ దళ్ మతోన్మాద సంస్థలను బలపరుస్తూ పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేసే విధానాలను ప్రవేశపెట్టి మనుదర్మ విధానాన్ని బలపరుచుకొని దేశాన్ని పరిపాలించడానికి ప్రయత్నం చేస్తుందని అంత దుర్మార్గపు బిజెపితో పాటు సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్‌ను కూడా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన ప్రజానీకం ఓడించి బిఎల్ఎఫ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వక్కళ కిషన్, మంద భద్రయ్య, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**-ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు**



*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు అన్నారు. కరీంనగర్ జోనల్ స్థాయి, విస్తృత సమావేశం ఆదివారం హన్మకొండలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆర్టీసిలో కొత్త బస్సులు కొనలేదని, కొత్త నియమకాలు జరగలేదని, పని భారం, పెరిగిందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం, వల్ల ఆర్టీసి కార్మికులపై మరింత పనిభారం పెరిగిందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన 3000 బస్సులు కొనుగోలు చేయాలని అందుకు అవసరమైన సిబ్బందిని నియమకాలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలు బాధ్యతాయుతంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని సమస్య పరిష్కారం కోసం ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ రామచందర్, టి.ఎల్లయ్య, ఖమ్మం నుండి అధ్యక్ష కార్యద్శులు రాంబాబు, సుధాకర్, కరీంనతర్ నుండి రాజయ్య హాజరయ్యారు. వరంగల్-1 డిపో నుండి అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, ఉపేంద్రచారి, హనుమకొండ డిపో నుండి కృష్ణమూర్తి, మహేందర్, వరంగల్-2డిపో నుండి రమణ శ్రీనివాస్ హాజరయ్యారు. కార్మికుల పైన పనిభారాలు పెరిగినందున కార్మికుల యొక్క సంక్షేమం ప్రభుత్వం యాజమాన్యం చూడాలని కార్మికులకు రావలసిన పిఎఫ్, బకాయిలు, సిసిఎస్ నిధులు 2013 వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 2017 వేతనం 21 శాతంను తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా వేతనం ఏలియన్స్ వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రీజియన్ ట్రేజరర్ ఎన్.శ్రీనివాస్‌పాషా, సతీష్, రవి, రమణ, ప్రభాకర్, సునీత, సుధా, మనమ్మ, నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశం విజయవంతం చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఉత్తమ మహిళాగా ఏకలవ్య ఉపాధ్యాయురాలు



*గుండాల, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఉత్తమ మహిళగా గుండాల మండలం మామకన్న ఏకలవ్య పాఠశాలలో మ్యూజిక్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కొమరం సాంజితను ఎంపిక చేయడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, వైస్‌ప్రిన్సిపల్ రజిత శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సాంజితను పలు స్వచ్ఛంద సేవా సంస్థలు పట్టు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమకున్న పరిజ్ఞానంతో సమాజంలో ముందుకు సాగాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

### భగత్‌సింగ్ ఆశయాలకై పోరాడుదాం




*గుండాల, ప్రభాతవార్త:*

ఈ నెల 23న భగత్‌సింగ్ 93వ వర్థంతిని పురస్కరించుకుని ప్రతి ఒక్కరు భగత్‌సింగ్ ఆశయాల సాధనకై ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర నాయకులు యనగంటి గణేశ్, మండల అధ్యక్షులు పూనెం మంగయ్య, సనప కుమార్ తదితరులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో భగత్‌సింగ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, స్వాతంత్ర్య ఉద్యమంలో దేశం కోసం సర్వస్వాన్ని అర్పించిన నేతాగా భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

### పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పేదల కోసం పోరాడేది కమ్యూని స్టులేనని, ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. హసన్‌పర్తి మండలంలోని సుబ్బయ్యపల్లి గ్రామం నుండి 20మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం సిపిఐలో చేరగా వారికి సీపీఐ నాయకులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తక్కళపల్లి శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదల తరుపున వారి సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేని అన్నారు. బూర్జువా పార్టీలకు ఎన్నికలప్పుడే ప్రజలకు గుర్తుకు వస్తారని, కానీ, ఎర్రజెండా పార్టీలు నిరంతరం ప్రజల మధ్యనే ఉంటాయని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిరుపేదలను ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం వేలాది మందిని సమీకరించి భూపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదేనని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థినే గెలిపించుకునేందుకు సిపిఐ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మోతె లింగారెడ్డి, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రమాదకరంగా దమ్మపేట ప్రధాన రహదారి

## దుమ్ము,ఇసుకతో నిండిన రోడ్డు

దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,17,





గత కొన్ని నెలలక్రితం దమ్మపేట ప్రధాన రహదారి పై సెంట్రల్ లైటింగ్ పనులు మొదలు పెట్టి డివైడర్‌లోని మట్టి అడుగులోతు వరకు తీసి సగంలోనే పనులు నిలిపివెయటంతో ప్రమదాలు జరుగుతున్నాయి. డివైడర్ నుండి తీసిన మట్టిని ప్రక్కన పోయటంతో వాహనదారులకు ప్రధాన రహదారి అత్యంత ప్రమదకరంగామారింది.గత ప్రభుత్వంలో సెంట్రల్ లైటింగ్ పనులను ఎన్నికల ముందు హడవిడిగా ప్రారంభిం చారు.ఎన్నికలు సమీపించడంతో సెంట్రల్ లైటింగ్ పనులను నిలిపివేశారు .ప్రభుత్వం మరిన తరువాత తిరిగి పనులు ప్రారంభం కాలేదు.డివైడర్ నుంచి తీసినమట్టిని తిరిగి డివైడర్‌లో నింపకుండా అలా వదిలేశారు. ఉదాహరణకు కొన్ని నెలల క్రితం సెంట్ మేరి స్కూల్ వద్ద ద్విచక్రవాహనం స్కిడ్ అయిన సంఘటనలో ఇంటర్ చదివె విద్యర్థి ప్రాణాలు కోల్పోయడు.మల్కారం రోడ్డు వద్ద ఆంజనీయ దేవలయం దగ్గర జరిగిన యాక్సిడెంట్లలో వాహనదారులు గాయలపాలైనారు.తెలంగాణ నుండి ఆంధ్రకు ప్రధాన రహదారి కావటంతో ఈ రోడ్డుపై భారి వాహనాలు తిరుగుతూ ఉండటం వలన దుమ్ము,దూళి,గాలిలో కలిసి నడిచివెళ్ళె బాటసారులకు,ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగామారింది.ఈ రోడ్డుపై ఇసుక బాగా ఉండడంతో ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో దుమ్ముపడి,ద్విచక్ర వాహనదారుల బండి అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల వలన కొంత మందికి గాయలు, కాళ్ళు,చేతులు విరగయి.కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఇటు వంటి ప్రమాదాలు జరిగితే ఆకుటుంబానికి దిక్కెవరని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు. మాకు సెంట్రల్ లైటింగ్ లేకపోయిన పర్వలేదు,ప్రమాదాలు పునరవృతం కాకుండ సంబదిత ఆధికారులు రోడ్డుపై ఇసుకను తోలగించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతూన్నారు.

# అశ్వారావుపేట వార్త



## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం




దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,17,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేయటం హర్షిణీయమని దమ్మపేట మండల కమ్మ సంఘ అసోసియెషన్ అధ్యక్షుడు పోతినేని వెంకర్రావు అన్నారు.ఆదివారం మందలపల్లిలోని కమ్మ సంఘ భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దిశగా అన్ని సామాజిక వర్గలకు న్యాయం చేయటం అభినందనీయం అన్నారు.కమ్మ సామాజిక వర్గంలో నిరుపేదలను దృష్టిలో ఉంచుకోని కమ్మ కార్పోరేషన్ ఏర్పాటుకు అమోదం తెలపటం చాలా సంతోషమన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు.బట్టి.విక్రమర్క,మంత్రులు పోంగులేటి శ్రీనివాస రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు,రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఎంఎల్యే జారే ఆదినారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం,అల్లాడి అప్పారావు,పారుపల్లి భద్రం,సురేష్, హరి,మల్లేష్, మోహన్,కొంక శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# కాలం కాటేసింది... ఓభాగ్యుడు అందుడు అయ్యాడు

## -అపన్న హస్తం కోసం ఎదురుచూపు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కాలం కాటుకు ఓ అభాగ్యుడు అంధుడుగా మారిపోయాడు.. వివరాల్లోకి వెళ్ళగా సల్లూరి అజయ్ అనే యువకుడు చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోయి అనాధగా మారడంతో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో ఒక కాలు కోల్పోయి మతిస్థిమితం కోల్పోయి అవిటివాడుగా ఉన్న తాతయ్య వృద్ధురాలు అమ్మమ్మల దగ్గర నివసిస్తున్న క్రమంలో కూలి పని చేసుకుంటూ కష్టపడుతూ స్వయం కృషితో డిగ్రీ వరకు విద్యను చదువుకుని ఉద్యోగం చేసి తాతయ్య అమ్మమ్మలకు ఆసరాగా ఉందామని అనుకున్న సమయంలో మరోసారి దురదృష్టం కంటి వ్యాధితో భవిష్యత్తు అంధకారంలోకి మారింది. గత ఐదు సంవత్సరాల క్రితం గ్లూకోమా వ్యాధితో బాధపడుతూ కంటి నరాలు దెబ్బతినడంతో మొదట కంటిచూపు సన్నగిల్లడంతో బంధువుల స్నేహితుల సహకారంతో వైద్య పరీక్షలు చేయిం చుకుని శాస్త్ర చికిత్స చేయించు కునే స్థోమత లేక గ్లూకోమా వ్యాధితో బాధ పడుతూ అమ్మమ్మకు తాతయ్యలకు భారమ వుతున్న క్రమంలో రెండుకన్నులు ఒకదాని తర్వాత ఒకటి కంటి చూపులు కోల్పోయి పూర్తి అంధుడుగా మారిపోయారు. స్నేహితుల బంధువుల సహకారంతో ఒక్కన్ను ఆపరేషన్ చేసిన ఫలితం లేకుండా పోవడంతో ఆవేదన గురై అమ్మమ్మ తాతయ్యలకు అండగా ఉండలేకపోతున్నాను ఆవేదన ఇంట్లోనే ఒంటరి జీవితాన్ని అనుభవిస్తున్న ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి సామాజిక సేవకులు మానవత్వం కలిగిన స్వచ్ఛంద సంస్థల సహాయం కోసం అప్పన్న హస్తం కోసం గత ఐదు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ అంధుడిని ఆదుకోవాలని ప్రభాతవార్తతో వేడుకున్నాడు.

# ఆర్యవైశ్య చైర్మన్‌కు ఎన్నికైన సుజాతకు శుభాకాంక్షలు

దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,17,



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ తొలి చైర్మన్ గా ఎన్నికైన తాండూర్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కల్వ సుజాత కు దమ్మపేట ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి వెంకటరామారావు మరియు దమ్మపేట టౌన్ అధ్యక్షుడు దారా ప్రసాద్,కక్కిరాల రమేష్,కోనకళ్ళ చక్రధరరావు,కృష్ణ,సాయి,చినబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అనాథ ఆశ్రమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త- సుబేదారి:



హనుమకొండలోని సుబేదారి అనాధ ఆశ్రమ హాస్టల్‌లో ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. పాఠశాలలో 1979–80లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు 35 ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు. సుమారు 100 మంది పూర్వ విదాయర్థులు తమ స్నేహితులతో కలిసి వచ్చి అప్యాయంగా పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం హాస్టల్‌లో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రతి జిల్లాకు ఒక అనాథ ఆశ్రమ హాస్టల్ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి రవీందర్, శనిగారపు సురేష్, వెంకటేష్, రంజిత్‌కుమార్, పి.వెంకన్న, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# మండల వాసికి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ పదవి

## -హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

మల్హర్‌రావు, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన ప్రస్తుత భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డికి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మండల కాంగ్రెస్ నాయకులు, వల్లంకుంట గ్రామ ప్రజలు ఆనందంతో పటాకులు పేలుస్తూ, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలందించిన ప్రకాష్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినందుకుగాను రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ నవేందర్, మాజీ ఉప సర్పంచ్ మమత, కోయ్యూర్ మరియు వాళ్లెంకుంట గ్రామ శాఖల అధ్యక్షులు గద్దం ప్రేమ్ కుమార్, వేల్పుల మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్‌తో పాటు సీనియర్ నాయకులు ఐత సమ్మిరెడ్డి, బాపు రెడ్డి, స్వామి రెడ్డి, శ్రీనివాసరావు , ఎడ్ల రాము, అడపా రాజు, రవీందర్ నాయక్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

వరంగల్ కలెక్టరేట్, మార్చి 17 ప్రభాతవార్త




భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య కోరారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రావీణ్య సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో కలిసి జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18నుంచి 25వ తేదీవరకు నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల స్క్రూటినీ, 29వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు. వరంగల్ 15 ఎస్సీ పార్లమెంట్ పరిధిలోని స్టేషన్ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లలో ఓటరు జాబితా సవరణ తుదిఓటరు జాబితా ప్రకారం 18లక్షల 16వేల 543మంది ఓటర్లు 977మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుజాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితలో లేనివారు ఏప్రిల్ 15వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు**

**కారేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమౌతున్న దృష్ట్యా సింగరేణి మండల విద్యాశాఖ పరీక్షల ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి జయరాజ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...సింగరేణి మండలంలో వివిధ పాఠశాలల ద్వారా 524 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లిలో మోడల్ స్కూల్ జడ్పీహెచ్ఎస్ కారేపల్లిలో 2సెంటర్లు కోమట్లగూడెం పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా త్రాగునీరు బల్లలు ఇతర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 9:30గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా... 5నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చినా అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులంతా 1,2రోజుల ముందే పరీక్షా కేంద్రాలకు వెళ్ళి పరిశీలించాలని సూచించారు. పరీక్షల్లో ఎవరైనా కాపీయింగు పాల్పడితే వారిని మిగిలిన పరీక్షలు రాయకుండా డిబార్ చేస్తామని, ఉపాధ్యాయులు, సిబ్బంది పరీక్షల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుంది. భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షలు జరిగే సమయంలో వాటికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేస్తారు. విద్యార్థులు, పరీక్షల సిబ్బంది ఎవ్వరూ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్ళడం నిషేధం. విద్యార్థులు హాల్టికెట్, ప్యాడ్, పెన్, పెన్సిల్, షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలు మాత్రమే తీసుకుని వెళ్ళాలి. పరీక్ష ముగిసే వరకు విద్యార్థులు, సిబ్బంది బయటకు వెళ్ళరాదని పేర్కొన్నారు.






**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## మండలంలో కాంగ్రెస్ నాయకుల పర్యటన



**కారేపల్లి,మార్చి 17, ప్రభాతవార్త :** సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై వారిని ఆశీర్వదించారు. సింగరేణి మండలం సూర్యతండా గ్రామానికి చెందిన హరిదాస్ బుజ్జి దంపతుల కుమార్తె దివ్య వంశీకృష్ణ వివాహ వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు పగడాల మంజుల, కారేపల్లి ఎస్సై రాజారాంలు వారిని దీవించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రేలకాయలపల్లి, జైత్రతండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారావత్ రమేష్, సరోజ దంపతుల కుమార్తెలు రజిత, ప్రవళికల చెవుల కుట్టు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతి, మాజీ ఎంపీపీ పద్మావతి, మాజీ సర్పంచ్ భద్రునాయక్, వినోద్, శంకర్, రవి, భీముడు, వీరన్న, హరికృష్ణ, అమృత నాయక్, హరిదాసు, లక్ష్మణ్, ధరావత్ నరేష్, స్వరూప, సరోజ, రవి, శోభన్, మంగీలాల్, నాగులు, ఆదినారాయణ, పొక్కిలి శ్రీను, సన్నీ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు నేత సత్యనారాయణ మృతి



**కారేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** కారేపల్లి మండలం ఎర్రబోడుకు చెందిన మున్నూరుకాపు నేత అడప సత్యనారాయణ(65) శనివారం రాత్రి మృతి చెందారు. కొంత కాలంగ అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు, సీపీఎం మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు కాటేపల్లి నవీన్, బీఆర్ఎస్ నాయకులు అడప పుల్లారావు, కడియాల రాజు, కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, కడియాల సుధాకర్‌లు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అడప సత్యనారాయణ గ్రామంలో అక్షరాస్యత పెంచటానికి రాత్రి బడులు నిర్వహించారు. గ్రామాభివృద్ధి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు గమిడి నర్సింహారావు, పొట్లకాయల సత్యనారాయణ, అడపా రామారావు పాల్గొన్నారు.

## పండితాపురం పశువుల సంత వేలం వాయిదా...

**కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :** కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలంను సోమవారం నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఆదివారం తెలిపారు. తదుపరి వేలం పాట నిర్వహించే తేదీని అధికారికంగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గిరిజనులు, గ్రామస్తులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## సేవాలాల్ కప్ విజేత సింగరేణి



**కారేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం 2జిల్లాల స్థాయి క్రికెట్ విజేతగా సింగరేణి మండల జట్టు నిలిచింది. గోర్ బంజారా క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ కప్‌లో సత్తా చాటిన సింగరేణి మండల జట్టు మొదటి స్థానంలో నిలిచింది. విజేతగా నిలిచిన సింగరేణి జట్టుకు నిర్వాహకులు రూ. 50వేలు నగదుతో పాటు కప్‌ను అందజేశారు. విజేతగా నిలిచిన సింగరేణి జట్టును పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలో ప్రజల జీవితాల్లో వెలుగులు




**కామేపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండుకుంటున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత, సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్‌రావు అన్నారు. పండితాపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోమాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ప్రజా ప్రభుత్వం ఆకట్టుకుంటుందన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను మోసగించిన బీఆర్ఎస్‌కు రాజకీయ సమాధి తథ్యం అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబానికి జైలు జీవితం తప్పదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 10సంవత్సరాలు అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ పార్టీ రూ.లక్షల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేసిందని ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాన రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చి లూటీ చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు హరిగోస పడ్డారని పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక దళారులను ఆశ్రయిస్తే వారు రైతుల్ని నిలువుదోపిడీకి గురి చేశారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ నేతలు బహిరంగ విచారణకు సిద్ధమా...? అని ఆ యన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలోకాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోత్ నర్సింహానాయక్, మత్స్యసహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మేకపోతుల మహేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి ఉపేందర్, చల్లా మల్లయ్య, బండి లక్ష్మీనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి వైద్యశిబిరం వరుసగా 105వ నెల విజయవంతం



**వైరా,మార్చి17,ప్రభాతవార్త:** ప్రతి నెల మూడో ఆదివారం వైరా సిపిఎం కార్యాలయంలో జరిగే బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం వరుసగా 105వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు జట్ల రంగారావు మాట్లాడుతూ అంతర్జాతీయ నిపుణులు ఈ వేసవిలో తీవ్రంగా వేడి గాలులు బలంగా ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపధ్యంలో షుగర్, బిపి, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలు తగు జాగ్రత్తలతో ఉండాల్సిన అవసరం ఉందని ఉదయం 10గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, బొంతు సమత, మాదినేని రజిని, మాడపాటి సుజాత, గుడిమెట్ల మోహన్‌రావు, మల్లెంపాటి ప్రసాద్, పాసంగులపాటి చలపతిరావు, పుప్పాల నాగరాజు, అనుమోలు రామారావు కంభంపాటి సత్యనారాయణ, పూనాటి సూరయ్య, మాదినేని ఉదయ్, మందడపు నాగేశ్వరరావు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో గేదె మృతి



**వైరా,మార్చి17,ప్రభాతవార్త:** వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ సమీపంలో పామాయిల్ తోట ప్రక్కన కరెంటు స్థంభంపై వైరు తెగి పడటంతో విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందింది. వైరా మున్సిపాలిటీకి చెందిన దగ్గుల శ్రీనివాసరెడ్డి అనే రైతు గేదె అటు వైపు పోతుండగా కరెంటు షాక్ తగిలి చనిపోయింది. సుమారు రూ.1.20లక్షలు ఆస్తినష్టం జరిగిందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించి కరెంటు తీగను సరిచేశారు. ఆ పొలం వైపు మనుషులు ఉండి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని ప్రజలు తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరామర్శ



కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి శ్రీను కుమారుడు దేవరపల్లి వంశీకి ఇటీవల ప్రమాదంలో గాయాలు కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి నివాసంలో కలుసుకుని ఆర్యోగం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న మాటూరి మధుసూధన్‌రావును వారి నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాము, ఏనుగు సత్యంబాబు, తురాబలి, నరసింహారావు, తాళ్ళూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మంగపతి, బాగం ప్రభాకర్‌తో పాటు కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును పరిశీలించిన శిక్షణ కలెక్టర్



కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కల్లూరులోని పంచదార పరిశ్రమ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆదివారం శిక్షణ కలెక్టర్ మాయాంక్ అగర్వాల్ పరిశీలించారు. ప్రతి రోజు తనిఖీ చేసిన వాహనము తనిఖీ రికార్డు వాహనములో తీసుకుపోతున్న నగదుకు సరైన ఆధారాలు ఉంచుకోవాలని, వాహనాల రాకపోకల వివరాలు తదితర సమాచారాన్ని తప్పనిసరిగా రికార్డులు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. 50 వేల రూపాయలకు దాటిన నగదును ఆధారాలు లేనిచో సీజ్ చేసి, జిల్లా అధికారులకు పంపటం జరుగుతుందని, తరువాత సరైన ఆధారాలతో చూపిస్తే నగదు అప్పజెప్పటం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండలపార్టీ అధ్యక్షునిగా హరికృష్ణ

మరిపెడ,మార్చి17,ప్రభాతవార్త



బిజెపి మరిపెడ మండల అధ్యక్షునిగా ఆకుల హరికృష్ణ ఆదివారం జిల్లా అధ్యక్షుడు వైవి రావు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చినందున వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో పార్టీని విజయతీరాలకు చేర్చుతామన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్



కల్లూరు, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన మాజీ వైస్ ప్రెసిడెంట్ ములగ అప్పారావు కుమారుడు నాగేంద్ర వివాహ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన శ్రీ సత్యనారాయణస్వామి వ్రతంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలకు హాజరైన మట్టా రాగమయి దయానంద్



పెనుబల్లి రూరల్, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెనుబల్లి గ్రామంలో బొర్రా మోహన్‌రావు, రాధ కుమారుడు, కుమార్తె బద్రీనాధ్, వైష్ణవిల నూతన వస్త్రాలంకరణ వేడుకకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరిని మట్టా దంపతులు ఆప్యాయంగా పలకరించి, సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా, ఎవరికైనా ఇబ్బంది ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. మట్టా దంపతులు తమ గ్రామానికి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, ఈడా కమలాకర్, పిల్లి నవజీవన్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, చీకటి చిన్న నరసింహారావు, చిట్టిమాది నాగేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరి మాధవరెడ్డి, కర్రి సదా తదితరులు పాల్గొన్నారు.

## ధరలకనుగుణంగా వేతనాలు నిర్ణయించాలి




కురవి,మార్చి17,ప్రభాతవార్త

పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల నోటిఫికేషన్‌లను సవరించి వేతనాలు నిర్ణయించాలని సిపిఐటి జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కురవి మండలకేంద్రంలో జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 73షెడ్యుల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కోటి ఇరవై లక్షల మంది నష్టపోయే విధంగా చాలా తక్కువగా వేతనాలు నిర్ణయించారన్నారు. పారిశ్రామికవేత్తల ఒత్తిడికి తలొగ్గకుండా కనీస వేతనాలు రూ.26వేలకు సవరించి జీవోలు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అంగన్వాడిలకు మే నెలమొత్తం సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లయ్య, నాయకులు నాగభూషణం, గోపయ్య, చంద్రావతి, గోపమ్మ, శ్రీను, వనజ, జయమ్మ, పూర్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణను అందరూ వినియోగించుకోవాలి



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

మహిళల సాధికారత కోసం సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణను అందరూ వినియోగించుకోవాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఎంపిటిసి చల్లా తిరుమలదేవిలు కోరారు. మండల పరిధిలోని శివాలయం దగ్గర గల ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను వారు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. సత్యమార్గ సర్వీసెస్ ఖమ్మం నిర్వాహకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ పూర్వ రోజులలో మహిళలు తమ కుటుంబ పోషణ కోసం అనేక సమస్యలు ఎదుర్కొన్నారని ప్రస్తుత తరుణంలో మహిళలను సమాజంలో ఉన్నత స్థాయికి నడిపించాలనే ఉద్దేశంతో సత్యమార్గ సొసైటిని స్థాపించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత ఇచ్చే ధృవపత్రం అనేక విధాలుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేము రజిత, ఇమాంబి, కటికి కిరణ్‌కుమార్, చల్లా నాగులు, కాపా మహేష్, జమాల్, శిక్షణ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు తల్లాడలో ఇసుక వేలం

తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వి. రవికుమార్ తెలిపారు. ఇటీవల పోలీస్‌లు మూడు లారీల ఇసుకను పట్టుకుని కేసు నమోదు చేయగా కోర్టు ఆదేశాల మేరకు ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అట్టి ఇసుకను మంగళవారం వేలం వేయటం జరుగుతుందని తెలిపారు.

## తల్లాడలో ఎస్ఎస్‌పి చెక్‌పోస్టు ఏర్పాటు



తల్లాడ, మార్చి 17, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తల్లాడలో జీఎస్ఆర్ గార్డెన్ ఎదురుగా ఎస్ఎస్‌పి చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ వి. రవికుమార్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పకట్బందీగా వాహనాలతో పాటు అనుమానితులను తనిఖీ చేయటం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ ఎస్. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎరుకల కులస్తులకు సముచిత న్యాయం

చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎరుకల కులస్తులకు సముచిత న్యాయం లభించిందని ఏకలవ్య మండల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాక దానికి చైర్మన్‌గా రాయపురం సాంబయ్యను ఎంపిక చేయడం పట్ల ఆ కుల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కమిటీ అధ్యక్షుడు పులుచేరు జంపయ్య ఆధ్వర్యంలో ఆదివారం సమావేశమై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే అనాధి కాలం నుండి తాము ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. అలాగే న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు.

**-ఎమ్మెల్యేను కలిసిన సంఘ బాధ్యులు....**

మండల కమిటి అధ్యక్షుడు జంపయ్య ఆధ్వర్యంలో వారంతా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాన్న రోజుల్లో ఎరుకల సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే కులవృత్తిని నమ్ముకొని జీవించే వారందరికి ఆర్థిక చేయూత అందివ్వాలన్నారు. ఈ సమావేశంలో పల్లకొండ తిరుపతి, పులుచేరు రాజేందర్, పులుచేరు వెంకటేష్, పల్లకొండ మల్లయ్య, సారయ్య, నర్సయ్య, సురేష్, సాంబరాజు, కట్ట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో తోపనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారు కుమారస్వామి అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,



పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్‌రెడ్డి, వర్రె సూరయ్య, కొత్తపల్లి రత్నం, చాగంటి నారాయణ, జంపయ్య, రాములు, ఇంద్రసేనారెడ్డి, తిరుమల్, బండారు శివ శంకర్, హరీష్, కక్కెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో భారీగా బదిలీలు

**-ఆర్.ఐ సరిత పలిమల సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ**

**-మండల నూతన ఆర్.ఐగా రాజశేఖర్**

మల్హార్‌రావు, ప్రభాతవార్త

మండల తహశీల్దార్ కార్యాలయంలో సుధీర్ఘకాలంగా ఆర్.ఐగా సేవలందిస్తున్న సరిత బదిలీ పై పలిమెల మండల సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ కాగా జూనియర్ అసిస్టెంటు నారా మధుకర్ మహముత్తారం తహశీల్దార్ కార్యాయానికి ఆఫీస్ సబర్డినెట్ గట్టయ్య మహాదేవ్‌పూర్ మండలానికి ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ మహాదేవపూర్ మండలానికి బదిలీ అయినట్టు మండల తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. అదే విధంగా మండలానికి నూతన ఆర్.ఐగా పలిమెల మండలంలో ఆర్.ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్‌గా కీర్తన ఆఫీస్ సబార్డినేట్‌గా మల్లేష్, ధరణి ఆపరేటర్‌గా సంతోష్ బదిలీ పై మండలానికి వచ్చినట్లు తాశీల్దార్ తెలిపారు.

## పలు కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ





ఖమ్మం రూరల్, మార్చి 17, ప్రభాతవార్త

అనారోగ్యం, వివిధ కారణాలతో ఖమ్మం రూరల్ మండలంలో మృతి చెందిన వారి ఇండ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి ఆదివారం వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించారు. తొలుత సత్యనారాయణపురంలో మెట్ట సుదర్శన్ రెడ్డి, అనుముల రామనర్సమ్మ ఇండ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆ తర్వాత రెడ్డిపల్లిలో ఉప్పల కృష్ణ, అనుముల కౌసల్యల గృహాల్లో ఓదార్చారు. ఎంవి.పాలెంలో, కాచిరాజుగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై చికిత్సపొందుత్ను కనకటి నారాయణ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడవద్దని, మంత్రి పొంగులేటి శ్రీనన్న అందరికీ అండగా ఉంటారని అభయమిచ్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తారని తెలిపారు.

## ముత్తగూడెం వద్ద ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్ట్ ఏర్పాటు




పెనుబల్లి, మార్చి 17, ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ముత్తగూడెం వద్ద ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసినట్లు వియం. బంజర్ ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పకట్బంధీగా వాహనాలతో పాటు అనుమానితులను తనిఖీ చేయటం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు.

## కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడులు

పెనుబల్లి, మార్చి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని కర్రాలపాడు గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు వియం. బంజర్ ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందాలు వేస్తున్న 11 మందిని పట్టుకుని వారి వద్ద నుండి రూ. 3900/-లు నగదు, రెండు కోడి కత్తులు, 7 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చి కేసు నమోదు చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు పట్టివేత

**-ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్టు తెలిపిన**

**-కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్.**

మల్హార్‌రావు, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఎలాంటి




బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీలను సీజ్ చేసి డ్రైవర్ మీద మరియు వెహికల్ ఓనర్ మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా తాడిచర్ల మల్లారం ప్రధాన రహదారి పై అక్రమంగా పోసి ఉంచిన నాలుగు ఇసుక కుప్పలను మండల తాహశీల్దార్‌కు అప్పగించడం జరిగిందని తెలిపారు. అదే విదంగా బిల్లులు లేకుండా దొంగ ఇసుక తరలిస్తే ఎలాంటి వ్యక్తులైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం డిఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగర్జునరావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ హెచ్చరించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## రాయల నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు బాణాసంచా కాలుస్తూ ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన వేణు, మైసా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, కనమర్లపూడి రాము, యడవల్లి నాగరాజు, మామిడి వెంకన్న, దోసపాటి చంద్రశేఖర్, గందు మహేష్, ఈవూరి శ్రీనివాసరెడ్డి, వెన్నపూసల సీతారాములు, కడియాల నరేష్, గూడవల్లి రామబ్రహ్మం, కైలాసపు వెంకటేశ్వర్లు, సుభాన్‌మియా పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌గా సుజాతగుప్తా నియామకం పట్ల హర్షం



నేలకొండపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌గా టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాతగుప్తాను నియామకం చేయడం పట్ల నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం మహిళా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి ఆధ్వర్యంలో వారు కల్వ సుజాతగుప్తాను కల్సి పుష్పగుచ్ఛాలను అందచేసి శుభాకాంక్షలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్‌చైర్మన్ రేగూరి హనుమంతరావు, మండల కాంగ్రెస్ నాయకుడు దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు అధ్యక్షురాలు వల్లభు పరిమళ, రీజియన్ చైర్మన్ కొత్తకరుణ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు

టేకుమట్ల, మార్చి 17, ప్రభాతవార్త

టేకుమట్ల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని వసతుల సమకూర్చినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 02వ తేదీ వరకు జరిగే పదవ తరగతి బోర్డు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. పదవ తరగతి ఎగ్జామ్ ఉన్నందున టేకుమట్లలో 144 సెక్షన్ నిర్వహించడం జరిగినది, ఎగ్జామ్స్ జరిగే సెంటర్ వద్ద గుంపులు గుంపులుగా గుమ్మికూడి ఉండరాదు. విద్యార్థిని, విద్యార్థులు, పరీక్షలు రాసే సమయంలో టేకుమట్ల మండల కేంద్రంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పు అని ఎస్సై హెచ్చరించారు.

# ప్రలోభాలు లేని ఎన్నికలకు సహకరించండి

- అవసరమైతే కాంట్రాక్ట్ ఉద్యోగులను వినియోగిస్తాం
- ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్స్‌ను వేరే కౌంటర్లో లెక్కిస్తారు
- నిబంధన వాడిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-**

దేశంలోనే అన్ని ప్రాంతాల కంటే మన ప్రాంతంలోనే ఎన్నికల సమయంలో డబ్బు ఇతర ప్రలోబాలు ఎక్కువగా జరుగుతున్నాయని అభిప్రాయం ఎన్నికల సంఘానికి ఉందని జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్ పేర్కొన్నారు.అందుకే ఎన్నికల సమయంలో డబ్బు ఇతర ప్రలోబాలు జరగకుండా అడ్డుకునేందుకు రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు పూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆదివారం జెడ్పి మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి మాట్లాడారు.సాధ్యమైనన్ని ఎక్కువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.గత ఎన్నికల్లో చెక్‌పోస్టుల వద్ద అధికారులు కొంతమంది సాధారణ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆస్పత్రికి వెళ్లే రోగులు వద్ద ఉన్న డబ్బులు కూడా సీజ్ చేసి ఇబ్బందులు పాలు చేశారని ఈసారి అలా జగరకుండా చర్యలు తీసుకుంటారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ అటువంటి ఘటనలు గతంలో జరిగిన మాట నిజమేనని ఈసారి ఆ విషయంలో, జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన సమాధానం ఇచ్చారు.అదే విధంగా ఖమ్మం పార్లమెంటు పరిధి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నందున లాండ్ ఆర్డర్‌తో సహా ఎన్నికల సందర్భంలో జరిగే కొన్ని సంఘటనలకు సంబంధించిన సమాచారం భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన వాటికి సంబంధించి కూడా ఖమ్మంలోనే మీడియాకు అందజేయాలని సూచించగా అలాగే చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ వస్తుందని ఆరోజు నుంచి నామినేషన్లు ప్రారంభమై నామినేషన్లకు 25తేది చివరి తేదిగా ఆయన పేర్కొన్నారు.ఏప్రిల్ 26న స్క్రూటిని ఉంటుందని ఏప్రిల్ 29వ తేదిన ఉపసహారులకు చివరితేది అని ఆయన వివరించారు. మే 13వ తేదిన సోమవారం ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు.జూన్ 4వ తేది మంగళవారం ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఫలితాలు అదే రోజు వెలువడతాయని గౌతమ్ పేర్కొన్నారు.9 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో అసిస్టెంట్ రిటైనింగ్ ఆఫీసర్ల వివరాలను ఆయన ఈ సందర్భంగా వివరించి వారి పేర్లను వారి మొబైల్ నెంబర్లను కూడా మీడియాకు విడుదల చేశారు.

ఖమ్మం పార్లమెంటు పరిధిలో మొత్తం 16లక్షల 23వేల 814 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.వీరిలో మహిళ ఓటర్లు 8,39,640మంది కాగా పురుష ఓటర్లు సంఖ్య 7,84040 మంది ఉన్నారు.ఇదిలా ఉంటే ఎన్నారై ఓట్లు 222 కాగా సర్వీసు ఓటర్ల సంఖ్య 886 మంది ఉన్నారు.పార్లమెంట్ పరిధిలో 85సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 10వేల318 మంది ఉండగా దివ్యాంగుల ఓట్లు30,389ఉన్నట్లు చెప్పారు.వయోభారం ఉన్నవారు దివ్యాంగులకు అవసరమని వారు కోరితే ఇంటి నుంచే ఓటు వేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.మొత్తం 1083 ప్రాంతాల్లో 1896 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గౌతమ్ తెలిపారు.ఇక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎఫ్ఎస్‌టి బృందాలు12,ఎస్ఎస్‌టి బృందాలు 15,ఎన్నిపి బృందాలు 27,సెక్టోరల్ ఆఫీసర్స్141 మందిని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ సారి పోస్టల్ బ్యాలెట్‌లను సఫరేటు కౌంటర్లో లెక్కిస్తారని ఆయన వివరించారు.గత ఆసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్లు కూడా అదే కౌంటర్లలో లెక్కించమని ఈ సారి ప్రత్యేక కౌంటర్లు లెక్కిస్తారని అన్నారు.ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడితే ఎన్నికల కమీషన్ అనుమతితో కాం ట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న కేజిబివి స్కూల్‌లలో పనిచేసే ఉపాధ్యాయులను ఉపయోగిస్తామని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

గత ఎన్నికల్లో కూడా వారి సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. కస్తూర్బా గాంధీ స్కూల్‌లో చాలా కాలంనుంచి పనిచేసే సీనియర్లు ఉన్నారని వారిని మాత్రమే ఎన్నికల విధుల్లోకి తీసుకుంటామని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరిచూసుకోవాలని,జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల నియమావళి ఎక్కడైనా ఉల్లంఘన జరుగుతున్నట్లు ప్రజల దృష్టికి వచ్చినప్పుడు సి విజిల్ యాప్ 1950టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి-విజల్ యాప్‌లో లైవ్ వీడియో ఆఫ్‌లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు చర్యలు తీసుకుంటారని అన్నారు.నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఆసెంబ్లీ ఎన్నికల వరకు దరఖాస్తు చేసిన వారందరికి ఎపిక్‌కార్డులు అందజేశామని,35837ఎపిక్‌కార్డులు పంపిణీకి పోస్టల్ శాఖకు అందజేసినట్లు 41013 ఎపిక్‌కార్డులు ముద్రణకు వెండర్ దగ్గర ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు.అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాన్నామన్నారు. జిల్లాలో 2ఇంటిగ్రేటెడ్, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24గంటల పాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు.50వేల పైబడి నగదుకు ఆధారాలు వెంట వుండాలన్నారు.పెట్రోల్‌బంక్, జ్యూవెల్లరి, షాపింగ్‌మాల్ నుండి ప్రతి రోజు నగదు తరలింపు,బ్యాంక్ డిపాజిట్ వివరాలు, డబ్బు రవాణా చేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ ట్రైనీ ఐపిఎస్ మౌనిక, జెడ్పి సిఈవో వినోద్, డిపిఆర్ఓ ఎం.ఎ గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల్‌రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, బిజేపి పార్టీ ప్రతినిధి గంటేల విద్యాసాగర్, ఆమ్‌అద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, సిపియం పార్టీ ప్రతినిధి ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి రాజేశ్వరి, పాత్రికేయులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగకరం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మార్షల్ ఆర్ట్స్‌లో కరాటే శిక్షణ ఆత్మరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతుందని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎస్సై కేశవరావులు అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద పీహెచ్‌సీ క్రీడామైదానంలో కరాటే ట్రైనింగ్ ముగింపు, ప్రదర్శన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. మూడు నెలల పాటు కరాటేలో శిక్షణ పొందిన కస్తూరిభా ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు, కరాటే ప్రదర్శన సాహస విన్యాసాలు నిర్వహించారు. వారి ప్రదర్శన మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. కరాటే శిక్షణ ఇచ్చిన గురువు బన్ని మాస్టర్‌ను వారు అభినందించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు శేఖర్, శ్రీధర్, పీఈటీ అన్నపూర్ణ, ముద్దరాజు, వీరభద్రం, కోటేశ్వరరావు, నాగార్జున, వెంకన్నబాబు, బీఆర్ఎస్ నాయుడు ఎం.డీ.జానిపాషా, మాజీ సర్పంచ్‌లు సరియం సీతారాం, వర్సా చిన్నారావు, ఆదినారాయణ, సర్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## నేడు జరిగే ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 17 - ప్రభాతవార్త:**

ఈ నెల 18వ తేదీ సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లా యంత్రాంగం లోక్ సభ ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వాములైనందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాతానకలికంగా రద్దు చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎనర్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరుగుతుందని, ప్రజలు గమనించి ఫిర్యాదులు అందజేసేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

## రాష్ట్ర అటవీ అభివృద్ధి డెవెలప్‌మెంట్ చైర్మన్‌గా పొదెం వీరయ్య

-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిమి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి డెవెలప్‌మెంట్ చైర్మన్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముందు ముందు ఇంకా పెద్ద పెద్ద పదవులు రావాలని ఆకాంక్షించారు. ఆనందం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, తమ్మళ్ళ వెంకటేశ్వరరావు (టీవీ) బంధం శ్రీనివాస్‌గౌడ్, సలీం, బసవరాజు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజ్, యూత్ కాంగ్రెష్ డివిజన్ అధ్యక్షుడు చింతిరాల సుధీర్‌కుమార్, వాసిరెడ్డి సాంబశివరావు, కాపుల శ్రీను, చింతిరాల అరుణ్, తోకల ప్రసాద్, శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు టౌన్ ప్రెసిడెంట్ వసంతాల రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి పందాల సరిత, ఎస్కే వసీవ్, మైనార్టీ సెల్ అధ్యక్షురాలు ఎస్కేఆర్‌సీ సెక్రటరి జగ్గకుమారి, వడ్లమూడి కుమారి, జయ, గౌరీ, రూప, కుసుమ, నాగమణి పాల్గొన్నారు.